


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — PEN POWER TELUGU DAILY — ప్రశ్నించడం మన హక్కు





సంపుటి : 11 సంచిక : 218 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు సోమవారం 14 ఏప్రిల్ 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 218 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE MON 14 APRIL 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada, Visakhapatnam, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur


## 2025 సీనియర్ ఇంటర్ ఫలితాల్లో ఆదిత్య విజయకేతనం

### నల్లమిల్లి సవితకు రాష్ట్ర స్థాయి ప్రథమ స్థానం






**మండపేట, పెన్ పవర్ ఏప్రిల్ 13:** 2025 సంవత్సరానికి సంబంధించిన సీనియర్ ఇంటర్మీడియట్ ఫలితాల్లో మండపేట ఆదిత్య జూనియర్ కాలేజీకి చెందిన విద్యార్థిని నల్లమిల్లి సవిత అసాధారణ విజయం సాధించింది. ఎం.పి.సి. గ్రూపులో గరిష్ఠమైన 1000 మార్కులకు గాను 992 మార్కులు సాధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయిలో ఫస్ట్ ర్యాంక్ ను పొందింది. ఈ సందర్భంగా ఆదిత్య జూనియర్ కాలేజీ డైరెక్టర్ చిర్ల జె. సుబ్బిరెడ్డి ఈ విషయాన్ని ప్రకటిస్తూ, నల్లమిల్లి సవిత కృషిని ప్రశంసించారు. ఆమె సాధించిన ఈ అత్యున్నత విజయానికి కారణమైన తల్లిదండ్రులను, కష్టపడి బోధన చేసిన అధ్యాపక బృందాన్ని ఆయన అభినందించారు. విద్యార్థినికి నిత్యం చేయూతనందించిన విశాఖపట్నం నివాసి, రామవరం వాస్తవ్యుడు చింతా వెంకట రెడ్డి సహకారం అమూల్యమని పేర్కొన్నారు. ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి , సెక్రటరీ కృష్ణదీపక్ రెడ్డి సవితను, ఆమె తల్లిదండ్రులను, మెంటార్లను ప్రత్యేకంగా అభినందిస్తూ, ఈ విజయంతో ఆదిత్య విద్యాసంస్థల ప్రతిష్ఠ మరింత పెరిగిందని తెలిపారు. ఇటువంటి ఘనవిజయాలు విద్యార్థుల కృషికి, ఉపాధ్యాయుల మార్గదర్శనానికి నిదర్శనమని, రాబోయే విద్యార్థులకు ఇది ప్రేరణగా నిలుస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## అనకాపల్లి బాణాసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు..

# ఎనిమిది మంది మృతి

- బాణసంచా ప్రమాదంలో ఎనిమిదికి పెరిగిన మృతుల సంఖ్య... రూ.15 లక్షల చొప్పున పరిహారం
- అనకాపల్లి జిల్లాలో విషాదం
- కైలాసపట్నంలోని బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు
- ఘటన స్థలాన్ని పరిశీలించిన హోం మంత్రి అనిత





**పెన్ పవర్ డెస్క్:** బాణసంచా తయారీ కర్మాగారంలో పేలుడు ఘటన అనకాపల్లి జిల్లాలో విషాదాన్ని నింపింది. కోటవురట్ల మండలం కైలాసపట్నంలో ఇవాళ ఓ బాణసంచా తయారీ కేంద్రంలో భారీ విస్ఫోటనం జరిగింది. ఈ ఘటనలో మృతుల సంఖ్య ఎనిమిదికి పెరిగింది. ఈ ప్రమాదంలో మరికొందరికి తీవ్ర గాయాలు కాగా, వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. మృతులను... కైలాసపట్నంకు చెందిన అప్పికొండ తాతబాబు (50), సంగరాతి గోవింద్ (40), దేవర నిర్మల (38), పురం పాప (40), గుప్పిన వేణుబాబు (34)... భీమిలికి చెందిన హేమంత్ (20), రాజుపేటకు చెందిన దాడి రామలక్ష్మి (35), చౌడువాడకు చెందిన సేనాపతి బాబూరావు (55)గా గుర్తించారు. ప్రమాద సమయంలో బాణసంచా తయారీ కేంద్రంలో 15 మంది కార్మికులు ఉన్నారు. జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ విచారణకు ఆదేశించారు. కాగా, హోం మంత్రి అనిత కైలాసపట్నం చేరుకుని ప్రమాద స్థలిని పరిశీలించారు. ప్రమాద ఘటనపై స్థానికులు, అధికారులతో ఆమె మాట్లాడారు. ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. మృతుల కుటుంబాలకు మంత్రి అనిత రూ.15 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రమాదం జరిగిన వెంటనే అధికారులు సహాయక చర్యలు చేపట్టారని వెల్లడించారు. ఈ ప్రమాదంలో 8 మంది మృతి చెందారని, ఏడుగురికి గాయాలయ్యాయని తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించామని అనిత చెప్పారు. అగ్నిప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేవ్ ఆరా తీశారని వెల్లడించారు. ఈ ప్రమాద ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరుగుతుందని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## తజకిస్థాన్, మయన్మార్ లలో భూకంపం



**పెన్ పవర్ డెస్క్:** తజికిస్థాన్‌లో ఆదివారం ఉదయం భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై దీని తీవ్రత 6.4 పాయింట్లుగా నమోదైంది. ఆదివారం ఉదయం 9.54 గంటల ప్రాంతంలో భూమి

వివరాలు 2లో..

## కుమార్తెను నరబలి ఇచ్చిన తల్లికి మరణశిక్ష ....

# సూర్యాపేట కోర్టు సంచలన తీర్పు

- 2021లో దారుణ ఘటన
- సర్పదోషం పోగొట్టుకునేందుకు కన్నబిడ్డనే బలి
- గతంలో భర్తపై తూకం రాయితో దాడి
- అరుదైన కేసుగా భావించి మరణశిక్ష విధించిన న్యాయస్థానం

వివరాలు 2లో..





## ఎడిటర్ వ్యూ

# అంతా ఆయనే చేశాడు.. ధర్మరాజు కాదు.. ఆయన దృతరాష్ట్రుడు

తెలంగాణ కాంగ్రెస్ రాజకీయాలు ఎప్పుడూ హీట్ గానే కొనసాగుతుంటాయి. కూల్ గా సరదాగా సాగితేనే ఆశ్చర్యపోవాలి. తప్పించి నేతల మధ్య ఆరోపణలు రావడం ఎప్పుడూ మామూలే. కాంగ్రెస్ కూడా వీటిని పెద్దగా పట్టించుకోదు. తాజాగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఈ కోవలోకి చెందినవే. మంత్రివర్గ విస్తరణ జరుగుతుందని, తనకు మంత్రి పదవి వస్తుందని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గట్టిగా నమ్మారు. అంతేకాదు ఒక అడుగు ముందుకేసి తనకు హోంశాఖ అంటే ఇష్టమని కూడా ఆయన మీడియాతో అన్నారంటే కోమటిరెడ్డి ఎంత కాన్ఫడెన్స్ గా ఉన్నారో అర్థం చేసుకోవచ్చు. అయితే ఏప్రిల్ 3వ తేదీన మంత్రివర్గ విస్తరణ జరుగుతుందని భావించినా అది జరగలేదు.

**మంత్రివర్గ విస్తరణ జరగకపోవడానికి...**

అయితే మంత్రి వర్గ విస్తరణ జరగకపోవడానికి, తనకు మంత్రి పదవి రాకపోవడానికి కారణం జానారెడ్డి అంటూ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బాంబు పేల్చారు. జానారెడ్డి, కోమటిరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి కుటుంబాలు మొత్తం మూడు గ్రూపులుగా నల్లగొండ జిల్లా కాంగ్రెస్ ను శాసిస్తున్నాయి.ముగ్గురు సీనియర్ నేతలు, ముగ్గురు కాంగ్రెస్ లో కీలక నేతలు కావడంతో అధికారంలోకి వస్తే ఈ జిల్లా నుంచి ముగ్గురు మంత్రి వర్గంలోకి రావడం గ్యారంటీ. అయితే ఈసారి జానారెడ్డి ఎన్నికలకు దూరంగా ఉండటంతో ఆయన కుమారుడు పోటీ చేసి విజయం సాధించారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇప్పటికే కేబినెట్ లో ఉన్నారు. అయితే మూడో మంత్రి పదవి అదే జిల్లాకు చెందిన, ఒకే సామాజికవర్గానికి చెందిన నేతకు ఇవ్వడంపై అనేక విమర్శలు తలెత్తాయి.

**ఎన్నికలకు ముందు...**

గత ఎన్నికలకు ముందు తాను కాంగ్రెస్ లోకి రావడానికి పార్టీ అధికారంలోకి వస్తే మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చారని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చెబుతున్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీలో ఉన్న సోదరుడు వెంకటరెడ్డికి మంత్రి పదవి ఇచ్చినా తన పదవికి ఢోకా ఉండదని ఆయన ధీమాగా ఉన్నారు. కానీ జానారెడ్డి రాసిన లేఖతో తనకు మంత్రి పదవి పెండింగ్ లో పడిపోయిందని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అభిప్రాయపడుతున్నారు. అదే విషయాన్ని మీడియాకు బహిరంగంగానే చెప్పారు. నిజానికి జానారెడ్డి అధినాయకత్వానికి లేఖ రాశారు. కానీ అందులో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా నేతలకు మంత్రి వర్గ విస్తరణలో చోటు కల్పించాలని మాత్రమే రాశారు.

**మంత్రి పదవి రాకుండా...**

కానీ తనకు మంత్రి పదవి రాకుండా అడ్డుకునేందుకే జానారెడ్డి ఈ లేఖను రాశారంటూ జానారెడ్డిపై ఫైర్ అయ్యారు. అధినాయకత్వం తనకు మంత్రి పదవి ఇవ్వాలని భావించినా కొందరికి చెమటలు పడుతున్నాయని, ధర్మరాజుగా ఉండాల్సిన జానారెడ్డి దృతరాష్ట్రుడిగా వ్యవహరిస్తున్నారంటూ మండిపడ్డారు. తనకు మంత్రి పదవి రాకుండా అడ్డుపడింది జానారెడ్డి అంటూ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. పదవిని అడుక్కునే పరిస్థితుల్లో తాను లేనని, తననుచూసి అందరూ ఎందుకు భయపడుతున్నారో అర్థం కావడం లేదని, అన్నదమ్ములకు మంత్రిపదవి ఇస్తే తప్పేంటని ఆయన ప్రశ్నిస్తున్నారు. దీంతో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇకరాదని తెలిపోయినట్లేనని కాంగ్రెస్ నేతలే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# కుమార్తెను నరబలి ఇచ్చిన తల్లికి మరణశిక్ష .... సూర్యాపేట కోర్టు సంచలన తీర్పు

- మొదటి పేజి తరువాయి

**పెన్ పవర్ డెస్క్:**సూర్యాపేట కోర్టు సంచలన తీర్పును వెలువరించింది. 2021లో తన సొంత బిడ్డను నరబలి ఇచ్చిన బి. భారతి అనే మహిళకు మరణ శిక్ష విధిస్తూ తీర్పు చెప్పింది. భారతి తనకున్న 'సర్ప దోషం' తొలగిపోవాలనే దురుద్దేశంతో ఈ దారుణానికి ఒడిగట్టింది. భర్తపై తూకం రాయితో దాడి చేసిన కేసులో ఆమె గతంలోనే జైలు శిక్ష అనుభవించింది. ఈ నేరం కూడా ఆమెకు మరణ శిక్ష పడటానికి ఒక కారణంగా మారింది.మోతే మండలం మేకలపాటి తండాలో 2021 ఏప్రిల్ 15న ఈ దారుణం జరిగింది. భారతి ఇంట్లో ప్రత్యేక పూజలు చేస్తూ, ఏడు నెలల పసికందు గొంతు కోసి, నాలుకను కూడా కోసింది. ఆ సమయంలో ఆమె భర్త కృష్ణ, అనారోగ్యంతో మంచానపడిన మామ మాత్రమే ఇంట్లో ఉన్నారు. బిడ్డ ఏడుపు విని మామ లేచి చూడగా, రక్తపు మరకలతో భారతి బయటకు వస్తూ కనిపించింది. దేవుళ్ళకు బలి ఇచ్చి సర్పదోషం పోగొట్టుకున్నానని భారతి చెప్పింది.వెంటనే ఈ విషయాన్ని ఆయన తన కుమారుడు కృష్ణకు చెప్పారు. దాంతో కృష్ణ బంధువులకు, ఇరుగుపొరుగు వారికి విషయం చెప్పడంతో వారు చిన్నారిని ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే పాప మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మోతే పోలీసులు భారతిని అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో పోలీసులు 10 మంది సాక్షులను విచారించారు. భారతికి సర్పదోషం ఉందని, దాని నివారణ కోసమే ఈ దారుణానికి ఒడిగట్టిందని కృష్ణ తెలిపాడు. అంతేకాకుండా, 2023లో కృష్ణ నిద్రిస్తుండగా భారతి తూకం రాయితో తలపై దాడి చేసింది. ఈ దాడిలో కృష్ణ తీవ్రంగా గాయపడ్డాడు. ఈ కేసులో భారతికి ఏడాది జైలు శిక్ష పడింది. పాఠశాలలో భారతి, కృష్ణ క్లాస్‌మేట్స్. ఆర్థిక పరిస్థితులు సరిగా లేకపోవడంతో మొదట ఆమెకు వేరే వ్యక్తితో వివాహం జరిగింది. ఆ తర్వాత మనస్పర్థల కారణంగా విడాకులు తీసుకున్నారు. 2019లో కృష్ణ, భారతి వివాహం చేసుకున్నారు. పెళ్లికి ముందు భారతి మానసిక సమస్యలతో బాధపడేదని, ఖమ్మంలో మానసిక వైద్యులను కూడా సంప్రదించామని కృష్ణ తెలిపాడు. ప్రస్తుతం భారతి చంచల్‌గూడ మహిళా జైలులో ఉంది. అన్ని సాక్ష్యాలను పరిశీలించిన తర్వాత కోర్టు ఈ కేసును 'అరుదైన కేసు'గా పరిగణించి భారతికి మరణ శిక్ష విధించింది.

# అమెరికా కొత్త నిబంధన... లేకపోతే దేశం విడిచి వెళ్లిపోవాల్సిందే!

- మొదటి పేజి తరువాయి

మించి అమెరికాలో నివసిస్తున్న ప్రతి ఒక్కరూ ఫెడరల్ గవర్నమెంట్ వద్ద తమ పూర్తి వివరాలు నమోదు చేసుకోవాలని, లేని పక్షంలో కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేసింది.

ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై నేరారోపణలు మోపి, జరిమానా విధించడంతో పాటు జైలు శిక్ష కూడా విధించే అవకాశం ఉందని అమెరికా హోం శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఎటువంటి సమస్యలు లేకుండా ఉండాలంటే, వెంటనే అమెరికాను విడిచి వెళ్ళడమే ఉత్తమ మార్గమని సూచించింది.

అమెరికాను వీడటానికి ఇదే సరైన సమయమని, సామాను సర్దుకుని స్వదేశానికి విమానం ఎక్కాలని హోం శాఖ సూచించింది. ఎటువంటి నేర చరిత్ర లేనివారు, ఇక్కడ సంపాదించుకున్న డబ్బుతో నిశ్చింతగా వెళ్లిపోవచ్చని తెలిపింది. ఒకవేళ ఎవరికైనా విమాన టికెట్ కొనుగోలు చేసే స్థోమత లేకపోతే, అమెరికా ప్రభుత్వం రాయితీ కూడా ఇస్తుందని పేర్కొంది. నిబంధనలు పాటించని వారిని వెంటనే దేశం నుంచి బహిష్కరిస్తామని హెచ్చరించింది. అంతేకాకుండా, బహిష్కరణ ఆదేశాలు అందుకున్న వారు ఒక్క రోజు ఎక్కువ సమయం ఉన్నా రోజుకు 998 డాలర్లు జరిమానా చెల్లించాల్సి ఉంటుందని, సొంతంగా వెళ్ళిపోకపోతే 1,000 నుండి 5,000 డాలర్ల వరకు జరిమానా విధిస్తామని తెలిపింది. భవిష్యత్తులో వారు చట్టపరమైన మార్గాల ద్వారా కూడా అమెరికాలో మళ్లీ ప్రవేశించే అవకాశం కోల్పోతారని హెచ్చరించింది. ఈ నిబంధనలు ప్రధానంగా హెచ్1బీ మరియు విద్యార్థి వీసాలపై ఉండేవారికి వర్తించనప్పటికీ, సరైన అనుమతులు లేకుండా అమెరికాలో నివసిస్తున్న వారిపై మాత్రం కచ్చితంగా ప్రభావం చూపుతాయని తెలుస్తోంది. ఒకవేళ హెచ్1బీ వీసాపై వచ్చి ఉద్యోగం కోల్పోయిన వారు నిర్ణీత గడువు దాటి ఇక్కడ ఉంటే వారిపై చర్యలు తప్పవని అధికారులు స్పష్టం చేశారు. విద్యార్థులు మరియు హెచ్1బీ వీసాదారులు అమెరికా చట్టాలు సూచించిన అన్ని నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు.

# ఇది మంగళగిరి ప్రజల మూడు దశాబ్దాల కల...

**పెన్ పవర్ డెస్క్:**మంగళగిరి సమీపంలోని చినకాకాని వద్ద వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ నేడు శంకుస్థాపన చేశారు. కూటమి నేతలతో కలిసి భూమిపూజ నిర్వహించిన అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టూరిజం, కల్చరల్, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్ కూడా పాల్గొన్నారు. దీనిపై నారా లోకేశ్ సోషల్ మీడియాలో స్పందించారు. "మంగళగిరి ప్రజల మూడు దశాబ్దాల కల వంద పడకల ఆసుపత్రి. ఏడాదిలోగా ఆ కలను నెరవేరుస్తామని చెప్పాను. ఇప్పుడు మాట నిలుపుకుంటున్నాను. ఇవాళ 100 పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి భూమి పూజలో పాల్గొన్నాను. 1984లో స్వర్గీయ అన్న ఎన్టీఆర్ గారు వైవీసీ క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన సందర్భంగా ఏర్పాటుచేసిన శిలాఫలకం వద్ద సెల్ఫీ దిగాను. మంగళగిరి పట్టణంలో 40 ఏళ్ల క్రితం 30 పడకల ఆసుపత్రికి అన్న ఎన్టీఆర్ గారు శంకుస్థాపన చేశారు. 40 ఏళ్ల తర్వాత 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి నేను శంకుస్థాపన చేయడం ఆనందంగా ఉంది" అని పేర్కొన్నారు.

# ఏపీలో పలువురు ఐఏఎస్ అధికారుల బదిలీలు

- మొదటి పేజి తరువాయి

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కమిషనర్‌గా ముత్యాలరాజును నియమించారు. రైతు బజార్ల సీఈవోగా కె.మాధవీలతను, ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ సొసైటీ కార్యదర్శిగా గౌతమిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయుష్ డైరెక్టర్‌గా దినేష్ కుమార్, వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా నీలకంఠారెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

# ఉక్రెయిన్, రష్యా యుద్ధం..సుమీ నగరంపై మిస్సైల్ దాడి.. 21మంది మృతి

- మొదటి పేజి తరువాయి

కార్యాలయం ప్రకటించింది. ఆదివారం ఉదయం 10:15 గంటలకు పామ్ సండే జరుపుకోవడానికి గుమికూడిన ప్రజలపై రెండు బాలిస్టిక్ క్షిపణులు సుమీ నగరం మధ్యలోకి దూసుకెళ్లాయని అధికారులు తెలిపారు. సంఘటన స్థలం నుండి అధికారిక ఛానెల్‌లలో షేర్ చేయబడిన వీడియోలు నగరం మధ్య ప్రాంతాలలో శిథిలాలు ,పొగ మధ్య మృతదేహాలు పడి ఉన్నట్లు చూపించాయి.

శనివారం తెల్లవారుజామున ఉక్రెయిన్‌లోని కైవ్‌లోని ఇండియాకు చెందిన ఫార్మాస్యూటికల్ కంపెనీ గిడ్డంగిపై రష్యా క్షిపణి దాడులు జరిగిన విషయం తెలిసిందే. భారత్ లోని ఆ దేశ రాయబార కార్యాలయం ధృవీకరించింది. భారత్ తో ప్రత్యేక స్నేహం అంటూనే రష్యా ఉక్రెయిన్‌లోని భారతీయ వ్యాపారాలను ఉద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకుంటుందని ఆరోపించింది.

ధ్వంసమైన గోడౌన్ ఉక్రెయిన్‌లోని అతిపెద్ద ఫార్మా కంపెనీలలో ఒకటైన కుసుమ్ అనే ఫార్మాస్యూటికల్ కంపెనీకి చెందినది.కుసుమ్ హెల్త్‌కేర్ మానవతా ప్రయోజనాల కోసం ఉపయోగించే అవసరమైన వైద్య సామాగ్రిని నిల్వ చేసింది. ఈ కంపెనీ భారతీయ వ్యాపారవేత్త రాజీవ్ గుప్తా యాజమాన్యంలో ఉంది.

# జనగామ జిల్లాలో వర్ష బీభత్సం.. ఈదురు గాలులు.. భారీ వడగండ్ల వాన

- మొదటి పేజి తరువాయి

సిత్యా తండాలో రాళ్ళ వర్షం కురిసింది. కుమ్రంభీమ్ జిల్లా కాగజ్‌నగర్?లో కూడా వడగండ్ల వాన కురిసింది. భారీ వర్షం కురవడంతో రోడ్లు జలమయం కావడం గమనార్హం. అకాల వర్షాలతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వరి, కూరగాయలపై ప్రభావం చూపుతుందని రైతులు కలవరపడుతున్నారు.వాతావరణ శాఖ పలు జిల్లాలకు వర్ష సూచన చేసింది. బంగాళాఖాతంలో ద్రోణి కొనసాగుతున్న కారణంగా క్యూమిలో నింబస్ మేఘాల వల్ల వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని పేర్కొంది.ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం జిల్లాల్లో ఈరోజు అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. రేపు(ఏప్రిల్ 14, 2025) ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వర్షాల గురించి అప్డేట్ ఇచ్చింది.

# కేటీఆర్ పై మంత్రి పొన్నం సంచలన వ్యాఖ్యలు

- మొదటి పేజి తరువాయి

మాట్లాడేది ఆయనకే అర్థం కావడం లేదని అన్నారు. రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వస్తామని కేటీఆర్ కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. కంచ గచ్చిబౌలి భూములకు సంబంధించి బీజేపీ ఎంపీ వెనకుండి ప్రభుత్వాన్ని నడిపిస్తున్నాడన్న కేటీఆర్ ఆరోపణలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆ ఎంపీ పేరు చెప్పే దమ్ము, ధైర్యం లేదా అని కేటీఆర్ ను ప్రశ్నించారు. బీజేపీ నేతలు అవివేకంతో ఇష్టారీతిన మాట్లాడుతున్నారని మంత్రి పొన్నం విమర్శించారు. సీఎం మార్పుపై ప్రకటనలు చేస్తూ వారి అవివేకాన్ని బయటపెట్టుకుంటున్నారని అన్నారు. ఒకవేళ సీఎంను మార్చాలని అధిష్టానం నిర్ణయం తీసుకుంటే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ ఎప్పుడో ప్రకటన చేసేవారని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు.

# తజకిస్థాన్, మయన్మార్ లలో భూకంపం

- మొదటి పేజి తరువాయి

కంపించడంతో జనం భయాందోళనకు గురయ్యారు. ఇళ్లల్లో నుంచి బయటకు పరుగులు తీశారు. భూకంప కేంద్రాన్ని 10 కిలోమీటర్ల లోతులో ఉన్నట్లు గుర్తించినట్లు అధికారులు తెలిపారు. కాగా, మయన్మార్‌లో నేడు మరోసారి భూకంపం సంభవించింది. ఇక్కడి మీక్తిలియా ప్రాంతంలో 5.5 తీవ్రతతో భూ ప్రకంపనలు వచ్చాయని అధికారులు తెలిపారు.

# అమెరికా సందర్శన హక్కు కాదు, ఒక అవకాశం మాత్రమే

- మొదటి పేజి తరువాయి

నుంచి మినహాయింపు ఉండదని రూబియో తేల్చి చెప్పారు.

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రభుత్వం అనుసరిస్తున్న కఠిన విధానాలను రూబియో సమర్థించారు. అమెరికా జాతీయ భద్రత, వలస విధానాల విషయంలో రాజీపడేది లేదని ఆయన కుండబద్దలు కొట్టారు. ఇటీవల అమెరికాలోని కొన్ని కళాశాలల్లో అంతర్జాతీయ విద్యార్థులు చేసిన ఆందోళనలను ప్రస్తావించారు. కొలంబియా యూనివర్సిటీ విద్యార్థి మహమూద్ ఖలీల్ ఉదంతాన్ని ఆయన ఉదాహరణగా పేర్కొన్నారు. ఇజ్రాయెల్ వ్యతిరేక నిరసనల్లో పాల్గొన్నందుకు ఖలీల్‌ను దేశం నుంచి పంపించేందుకు అధికారులు సిద్ధమయ్యారు. అమెరికా చట్టాలను, విలువలను గౌరవించే వారికే ఇక్కడకు వచ్చే అవకాశం ఉంటుందని రూబియో స్పష్టం చేశారు.వీసా నిబంధనలను అతిక్రమించినా, నేరాలకు పాల్పడినా, హమాస్ లేదా హిజ్బుల్లా వంటి ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు ఉన్నా వీసాలను రద్దు చేసి, వారిని దేశం నుంచి బహిష్కరించే అవకాశం ఉందని రూబియో హెచ్చరించారు. వీసా పొందిన తర్వాత కూడా నిఘా ఉంటుందని, పరిస్థితులు మారితే చర్యలు తప్పవని తేల్చి చెప్పారు. చట్టవిరుద్ధంగా పనిచేయడం, ఉగ్రవాదానికి మద్దతు ఇవ్వడం వంటి చర్యలను అమెరికా ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తుందని రూబియో తెలిపారు.అమెరికాలో 30 రోజులకు మించి ఉండే విదేశీయులందరూ తప్పనిసరిగా తమ పేర్లను నమోదు చేసుకోవాలనే నిబంధనను కూడా ట్రంప్ ప్రభుత్వం తీసుకువచ్చింది. ఈ విధానాల వల్ల ప్రభుత్వ పర్యవేక్షణ ఎక్కువ అవుతుందని విమర్శకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అయితే, ప్రజల భద్రత, జాతీయ భద్రత కోసమే ఈ చర్యలు తీసుకుంటున్నామని ప్రభుత్వం చెబుతోంది. అమెరికా సమాజానికి ఉపయోగపడే వ్యక్తులకే వీసా వ్యవస్థ ఉద్దేశించబడిందని, దేశాన్ని నాశనం చేయాలనుకునే వారిపై కఠిన చర్యలు తప్పవని రూబియో హెచ్చరించారు.

# కష్టకాలంలో సహకరించిన ప్రధాని మోదీకి, పీఎంవోకు కృతజ్ఞతలు

- మొదటి పేజి తరువాయి

కార్యాలయం సమన్వయంతో అందించిన సహాయం కష్ట సమయంలో ఎంతో భరోసానిచ్చిందని పేర్కొన్నారు.ఉత్తరాంధ్ర గిరిజన ప్రాంతంలో 'అడవి తల్లి బాట' కార్యక్రమంలో పాల్గొని, ఎన్డీయే ప్రభుత్వం తీసుకువచ్చిన అభివృద్ధి పథకాలను ప్రారంభిస్తుండగా ఈ బాధాకరమైన వార్త తనకు అందిందని పవన్ కల్యాణ్ తెలిపారు. తన కుమారుడికి, ప్రమాదంలో చిక్కుకున్న ఇతర పిల్లలకు సకాలంలో సహాయం అందించడం ద్వారా తన కుటుంబానికి ఎంతో ధైర్యం, ఉపశమనం లభించిందని అన్నారు.

"ప్రత్యేకంగా బలహీన గిరిజన సమూహాల జీవితాలను మెరుగుపరచడానికి మీకున్న దార్శనిక నిబద్ధతకు అడవి తల్లి బాట నిదర్శనం. ఈ వర్గాల అవసరాలను పరిష్కరించడానికి మీరు తీసుకున్న అనేక చర్యలలో ఇది ఒకటి. వారి జీవితాలను మార్చేందుకు మీరు చేస్తున్న విస్తృత ప్రయత్నాలలో ఇది కీలకమైన భాగం. పీఎం జన్ మన్, పీఎం జీఎస్ వై, ఎంజీఎన్ఆర్ఈజీఎస్ సహాయంతో, ఈ కార్యక్రమం ద్వారా దాదాపు 1,069 కిలోమీటర్ల మేర రోడ్లను రూ.1,005 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్నారు. ఇది 601 బలహీన గిరిజన సమూహాల ఆవాసాల్లో కనెక్టివిటీ సమస్యలను పరిష్కరిస్తుంది. ఈ ప్రాజెక్ట్ గిరిజన ప్రాంతాల్లో రవాణాను మెరుగుపరుస్తుంది, పర్యాటకానికి మద్దతు ఇస్తుంది, సకాలంలో వైద్య సహాయం అందిస్తుంది, ముఖ్యంగా ఈ ప్రాంత ప్రజలు ఎప్పటినుంచో ఎదుర్కొంటున్న 'డోలీ' కష్టాలకు ముగింపు పలుకుతుంది" అని ప్రధాని మోదీని కొనియాడారు. ఈ క్లిష్ట సమయంలో తన కుటుంబానికి ఎంతో ధైర్యాన్ని ఇచ్చినందుకు మరోసారి కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు.

# తండ్రీ కొడుకులను, పవన్ కళ్యాణ్ ను నమ్ముకుంటే పోలీసులకు ఇదే గతి పడుతుంది

- మొదటి పేజి తరువాయి

ఆయన మాట్లాడుతూ... తండ్రీ కొడుకులను, పవన్ కళ్యాణ్ ను నమ్ముకుంటే పోలీసులకు ఏ గతి పడుతుందో కళ్లెదుటే కనిపిస్తోందని అన్నారు. హుందాతనం మరచి రెడ్ బుక్ రచయిత లోకేశ్ ను చూసుకుని, అడ్రస్ లేని పవన్ కళ్యాణ్ ను చూసుకుని రెచ్చిపోతే తిప్పలు తప్పవని పోలీసులను హెచ్చరించారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో అధికారులను వాడుకుని వదిలేయడం సాధారణమని, ఈ విషయాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎస్పైలు, సీఐలు గమనించాలని సూచించారు. చంద్రబాబు ఎవరినైనా ఎర వేస్తారని, బలి చేస్తారని పేర్ని నాని తీవ్రంగా విమర్శించారు. అధికారి, బంధువు, పోలీసు, కార్యకర్త ఎవరైనా చంద్రబాబుకు ఒకటేనని అన్నారు. కేవలం కార్యకర్తలను మెప్పించడానికి 11 మంది పోలీసులకు శిక్ష విధించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. రెడ్ బుక్ చూసో, లోకేశ్ మాటలు వినో, చంద్రబాబు ఆదేశాలనో పాటించి కొందరు పోలీసులు అతిగా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. దొంగ కేసులు పెట్టడం, కొట్టడం, తిట్టడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని, కాబట్టి అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

# మీ కోసం రద్దు

## జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్



**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 13**

ఏప్రిల్ (సోమవారం) 14 వ తేదీన డా. బి ఆర్ అంబేద్కర్ (ప్రభుత్వ సెలవు దినం) జయంతి సందర్భంగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమంను తాత్కాలికంగా రద్దు చేయడమైనదని ప్రకాశం జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున, ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని, ఫిర్యాదులు చేసేందుకు వ్యయ ప్రయాసలు పడి జిల్లా పోలీసు కార్యాలయంకు సోమవారం ప్రజలెవ్వరూ రావద్దని జిల్లా ఎస్పీ తెలియజేసారు. ఫిర్యాదుదారులు ఈ విషయాన్ని గమనించగలరని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# పెన్ పవర్ ప్రకాశం

# అపూర్వ కలయిక

ఆప్యాయంగా పాలకరించుకున్న
ఎమ్మెల్యే ముత్తుముల, మాజీ ఎమ్మెల్యే అన్నా
ఒకరినొకరు ఆలింగనం
ఉత్సాహంగా కేరింతలు కొట్టిన ఇరు శ్రేణులు
వీరి కలఇకకు నెమలి గుండ్ల రంగడి కళ్యాణ వేదిక అయ్యింది







**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 13**

నెమలిగుండ్ల రంగనాయక స్వామి కాళ్యాణ వేధిక ఇరువురు హేమా హేమీలను కలిపింది . మామధ్య ఎలాంటి వైరాలు లేవు , కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే పార్టీర్ధులం అని నెమలిగుండ్ల రంగడి కళ్యాణ వేదిక పై నిరూ పించుకున్న సంఘటన ఆదివారం నెమలిగుండ్లరంగస్వామి బ్రహోత్సవాలలో కళ్యాణ సమయంలో చోటుచేసుకుంది. గిద్దలూరు శాసనసభ్యలు ముత్తుముల అశోకరెడ్డి, మాజీ శాసనసభ్యులు అన్నా రాంబాబులు ఇరువురు దంపత్సమేతంగా స్వామివారి కల్యాణంలోపాల్గొని స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించి పీటలపై కూర్చున్నారు. ఈ సందర్బంగా ఇరువురు ఒకరినొకరు తారసపడ్డారు . కల్యాణ వేదికపై ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకొని , కుశల ప్రశ్నలు వేసుకొని ఆప్యాయంగా ఆలింగనం చేసుకొన్నారు. కళ్యాణ సమయంలో కళ్యాణ మూర్తులకు దండలను మార్చే ముందు ఆ పూలదండలను పట్టుకుని చేసిన నృత్యం భక్తులను ఆకట్టుకుంది. దీంతో ఒకాసారిగాకళ్యాణ వేధిక ప్రాంగణంలో శ్రేణులకేరింతలు మారుమ్రోగాయి . ఇరువురు నాయకులు నెమలిగుండ్ల రంగస్వామి ఆలయ అభివృధినే కోరుకున్నారు. ఈ కలయిక అపూర్వమని మన గిద్దలూరు సంస్కృతి సాంప్రదాయాలను కాపడాయని పలువురు అభినందిస్తున్నారు. కేవలం ఎన్నికల వరకే తాము ప్రత్యర్థులం అనిచాటుకున్నారని ఒరుకొంటున్నారు

### ప్రతాపం చూపుతున్న

# ప్రచండ భానుడు

## 40 డిగ్రీల సేల్స్ వరకు నమోదు



**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 13**

గిద్దలూరు , పరిసర ప్రాంతాల్లో ఆదివారం నాడు ప్రచండభానుడు తన ప్రతాపం చూపాడు. దీంతో వడగాల్పులు వీస్తున్నాయి. 10 గంటలకే భానుడి ప్రతాపం మొదలుకావటంతో ప్రజలు ఎండ తాపాని భరించలేక ఇండ్ల దారిపట్టారు. రోడ్లన్నీ నిర్మానుషంగా మారాయి. గత రెండు మూడు రోజుల క్రితం ఒక మోస్తరు వర్షం కురిసినప్పటికి , కొంతవాతావరణం చల్లబడిందిలే అనుకున్న ,ఆ ఆశ ఆడియాశ ఏ అయ్యింది అనేచెప్పాల్సి ఉంది . ఆతరువాత భానుని ప్రతాపం పెరిగి తీవ్ర ఎండవాతావరణం ఏర్పడింది. ఏ సి లు ఫ్యాన్లు లేనిదే ప్రజలు తట్టుకోలేక పోతున్నారు. ఎండల తీవ్రత పెరగటం మూలంగా ప్రజలు బయటకు అడుగులు వేయక పోవటం తో పలు వ్యాపారాలు లేక వ్యాపారస్తులు వాపోతున్నారు. ఏప్రిల్ నెలలోనే ఇట్లాఉంటే ఇక మే మాసం ఎట్లాచేయాలో యని ప్రజలు హడలిపోతున్నారు. వృద్దులు, కొంత వయస్సు మీరినవారు ఎండల వేడిమికి తట్టుకోలేక పోతున్నారు. ఎండల వేడిమి పెరుగుతుండటంతో , తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. వాతావరణం లో పెనుమార్పు వచ్చి ఎండల తీక్షణతో భూగర్భజలాలు అడుగంటి నీటి ఎద్దడి ఏర్పడే అవకాశాలు మెండుగా ఉన్నాయని , నిపుణులు , రైతులు ఆందోళన చెందుతున్నారు. అయితే నగరపంచాయతీ ప్రజల , ప్రయాణికుల దాహార్తి తీచేందుకు పట్టణంలో పలుచోట్ల చాలివేంద్రాలను ఏర్పాటు చేశారు. కానీ అక్కడ ఏర్పాటు చేసిన నీరు సరి పోవటం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. ఇంకా ఎండల తీవ్రత పెరుగుతుందని శ్యా స్త్రజ్ఞులు చెపుతుండటంతో ప్రజల్లో ఆందోళన పెరుగుతుంది.



# నివాస గృహాల మధ్య సెల్ టవర్ ఏర్పాటు నిలిపివేయాలి

**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 13:**

పట్టణము లోని మక్కా మసీదు వీధికి ఆనుకొని కేర్ దంత వైద్యశాల డాక్టర్ కి సంబంధించిన బిల్డింగ్ పై నివాస గృహల మధ్యలో సెల్ టవర్ ఏర్పాటు చేయడంపై స్థానికులు తీవ్ర అభ్యంతరం తెలుపుతు న్నారు. ఆ బిల్డింగ్ యజమాని స్థానికంగా నివాసం ఉండే వారు కాదు. అధిక అద్దెలు వస్తాయని సెల్ టవర్ కు అద్దెకు ఇచ్చారు. మక్కా మసీదు ప్రాంతంలో స్థానికంగా నివాసం ఉండే వారు అధికంగా చిన్న పిల్లలు, వృద్ధులు టవర్ రేడియేషన్ వల్ల అనారోగ్యం బారిన పడతామని ఆందోళన చెందుతున్నారు. అధికారులు దయచేసి వెంటనే విచారించి జనవాసాల మధ్య సెల్ టవర్ ఏర్పాటు చేయకుండ తగిన చర్యలు తీసుకొనివలసినదిగా అధికారులను కోరారు.



# నెమలి గుండ్ల రంగస్వామికి పట్టు వస్త్రాలను సమర్పించిన ఎమ్మెల్యే ముత్తుముల





**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 13**

గిద్దలూరు నియోజకవర్గం లో జేపీ చెరువు సమీపంలో నలమల్ల అటవీ ప్రకృతి సోయగాలు మధ్య వెలసిన నెమలిగుండ్లరంగస్వామి బ్రహోత్సవాలలో భాగంగా రెండవరోజు ఆదివారం మధ్యాహ్నం నెమలిగుండ్ల రంగస్వామి కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కళ్యాణానికి గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోకరెడ్డి, సతీమణి పుష్పలీల దంపత్సమేతంగా స్వామిని దర్శించుకుని , రంగడి కళ్యాణానికి సాంప్రదాయం ప్రకారం సంప్రదాయంగా పట్టు వస్త్రాలు సమర్పించారు. ఎమ్మెల్యే దంపతులకు అలయ మర్యాదలతో పూర్ణకుంభం , భాజభజంత్రీల తో కళ్యాణం వేదిక వద్దకు తోడ్కొని వచ్చారు . అనంతరం పట్టు వస్త్రాలు సమర్పించి పీటలపై కుర్చీని కళ్యాణము నిర్వహించారు. కల్యాణం వేదపండితులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ ఏడాది స్వామి వారి బ్రహోత్సవాలు ఎమ్మెల్యే ముత్తుముల ఆధ్వర్యంలో అంగ రంగ వైభవంగా జరుగుతున్నాయి. భక్తులకు మజ్జిగ చల్లనినీటి సరఫరచేశారు . స్వామి సర్వ దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు .



## వైకాపా రాష్ట్ర స్టూడెంట్ విభాగ సెక్రటరీగా గుంతోటి రవీంద్రనాథ్



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు ఏప్రిల్ 13**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర స్టూడెంట్ విభాగ సెక్రటరీగా గుంతోటి రవీంద్రనాథ్ ను వైకాపా అధినేత,మాజీ ముఖ్యమంత్రి, వైయస్ జగన్మోహన్ రెడ్డి నియమించారు. సంతనూతలపాడు నియోజకవర్గం, మద్దిపాడు మండలం బసవన్నపాలెం గ్రామానికి చెందిన గుంతోటి రవీంద్రనాథ్ కు రాష్ట్ర స్టూడెంట్ విభాగ సెక్రటరీగా పదవి రావడంపట్ల పలువురు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభినందనలు తెలియజేశారు. గుంతోటి రవీంద్రనాథ్ మాట్లాడుతూ తనకు ఈ అవకాశం కల్పించిన వైయస్ జగన్మోహన్ రెడ్డికి, మాజీ మంత్రి, సంతనూతలపాడు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ మేరుగు నాగార్జునకి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, దర్శి శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డికి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఇంటర్ మొదటి సంవత్సర ఫలితాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఎమ్మెల్యే ప్రశంశలు



**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 13**

ఇంటర్ మొదటి సంవత్సర ఫలితాల్లో గిద్దలూరు నియోజకవర్గ విద్యార్థులు తమ ప్రతిభను రాష్ట్ర స్థాయిలో నిరూపించినందుకు గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ, విజయవాడలోని ప్రముఖ కార్పొరేట్ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న గిద్దలూరు పట్టణానికి చెందిన యశ్వంత్ నాయక్ ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సర పరీక్షల్లో 470కు 467 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించారని తెలిపారు. అదే విధంగా ఎస్డీ అశ్రీష 466 మార్కులతో రెండవ ర్యాంకు, బి. సాయి మోహిత 465 మార్కులతో మూడవ ర్యాంకు సాధించారని పేర్కొన్నారు. ఇంతటి ప్రతిభ గిద్దలూరు విద్యార్థులు సాధించడమంటే, ఈ నియోజకవర్గంలో విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు ఎంత ఉన్నతంగా ఉన్నాయనే విషయాన్ని స్పష్టంగా చూపుతుందని శాసనసభ్యులు పేర్కొన్నారు. విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల మార్గదర్శకత ఈ విజయంలో కీలకపాత్ర పోషించాయని అభిప్రాయపడ్డారు. గిద్దలూరు నియోజకవర్గానికి చెందిన అనేక మంది విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలలో నిర్వహించబడే వివిధ పోటీపరీక్షల్లోనూ మెరుగైన ఫలితాలు సాధిస్తూ, నియోజకవర్గానికి మంచి పేరు తీసుకువస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విజయవంతమైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసిన శాసనసభ్యులు, వారి భవిష్యత్తు మరింత చిరస్మరణీయంగా, విజయవంతంగా మారాలని ఆకాంక్షించారు.

## ఈదుర గాలుల భీభత్సం





**పొన్నలూరు పెన్ పవర్ ఏప్రిల్ 13**

మండలంలోని చెన్నుపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాడు నేడు క్రింద నూతనంగా నిర్మించిన మధ్యాహ్న భోజనశాల శనివారం నాడు కురిసిన వర్షంతో కూడిన ఈదురుగాలు బిభత్సం సృష్టించటంతో భోజనశాల పై ఉన్న రేకులు పూర్తిగా లేచిపోయాయి. ఆ సమయంలో విద్యార్థులు లేకపోవడంతో ఎటువంటి ప్రమాదం జరగలేదని స్థానికులు తెలిపారు.

# ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్ష ఫలితాలలో మంచి ప్రతిభ కనబరిచిన కొమరోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు









***మొదటి సంవత్సరం ఫలితాలలో 45 శాతం, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో 76% ఉత్తీర్ణత సాధించిన కళాశాల.***

***మంచి మార్కులు సాధించి కళాశాలకు పేరు ప్రఖ్యాతలు సాధించిపెట్టిన కే తబిత, జమాల్ బాషా ముంతాజ్ ,భూ వర్షిని, అఖిల ,ప్రకాష్ లను అభినందించిన ప్రిన్సిపాల్ ప్రభాకర్, అధ్యాపకులు.***





**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 13**

రాష్ట్ర విద్యాశాఖ శనివారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ సంవత్సరాల పరీక్ష ఫలితాలలో కొమరోలు లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యంత ప్రతి మంచి మార్కులతో ఉత్తీర్ణులై కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు సాధించి పెట్టారు. కొమరోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి మొదటి సంవత్సరం పరీక్షలకు 84 మంది హాజరుకాగా వారిలో 38 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. దీనితో కళాశాలకు 45 శాతం ఉత్తీర్ణత లభించింది .ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 71 మంది విద్యార్థులు హాజరుకాగా వారిలో 54 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై కళాశాలకు 76% ఉత్తీర్ణత శాతాన్ని సాధించి పెట్టారు. ఆ కళాశాలకు చెందిన ద్వితీయ సంవత్సరం బైపిసి ఇంగ్లీష్ మీడియం విద్యార్థి కే తబిత 1000 మార్కులకు 949 మార్కులు సాధించగా ,ఎంపీసీ గ్రూపు చెందిన ఇంగ్లీష్ మీడియం విద్యార్థి ఎస్కే జమాల్ బాషా 939 మార్కులు సాధించాడు .సీఈసీ గ్రూపు నుంచి ఎస్కే ముంతాజ్ 924 మార్కులు సాధించింది .మొదటి సంవత్సరానికి చెందిన ఎంపీసీ ఇంగ్లీష్ మీడియం విద్యార్థిని కే భూ వర్షిని 470 మార్కులకు 450 మార్కులు ,బైపిసి విద్యార్థిని ఈ అఖిల 440 మార్కులకు 382 మార్కులు, సీఈసీ గ్రూపుకు చెందిన బి ప్రకాష్ 500 మార్కులకు 378 మార్కులు సాధించాడు. ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ సెకండ్ ఇయర్ పరీక్షా ఫలితాలలో మంచి మార్కులతో ఉత్తీర్ణులై కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతులు సాధించిపెట్టిన విద్యార్థులను ఆ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్, అధ్యాపకులు, సిబ్బంది మండలంలోని విద్యావేత్తలు అభినందించారు.

## డాక్టర్ అంబేద్కర్ జాతీయ ప్రతిభా అవార్డుకు ఎంపికైన డాక్టర్ బిజ్జం చిన్న నరసయ్య

**డాక్టర్ బిజ్జం చిన్న నరసయ్య విద్యార్హతలు సామాజిక సేవలను గుర్తించిన దక్షిణాది ప్రైవేటు లెక్చరర్స్ టీచర్స్ ఆర్గనైజేషన్.**

**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతోత్సవాన్ని పురస్కరించుకొని**

**ఈ నెల 13వ తేదీన గుంటూరులో అవార్డు అందుకోనున్న నరసయ్య.**

**కొమరోలు మండలం కసినేపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ బిజం చిన్న నరసయ్యకు వెల్లువెత్తుతున్న అభినందనలు.**



**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 13**

కొమరోలు మండలం చింతలపల్లి పంచాయతీలోని కసినేపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ బిజ్జం చిన్న నరసయ్య కు డాక్టర్ అంబేద్కర్ జాతీయ ప్రతిభ అవార్డు వరించింది .దక్షిణాది ప్రైవేట్ లెక్చరర్స్ టీచర్స్ ఆర్గనైజేషన్ ( ఎస్ పి ఎల్ టి ఓ) వారు విద్యాసామాజిక సేవా రంగాలలో అత్యంత ప్రతిభ కనబరిచిన వారికి డాక్టర్ అంబేద్కర్ జయంతోత్సవం పురస్కరించుకొని డాక్టర్ అంబేద్కర్ జాతీయ ప్రతిభ అవార్డులను ఈనెల 13వ తేదీన అందించేందుకు గుంటూరులో ఏర్పాటు చేశారు. కొమరోలు మండలం కసినేపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ బిజాజం చిన్న నరసయ్య విద్యార్హతలు ,సామాజిక సేవా రంగాలలో ఆయన చేస్తున్న కృషిని గుర్తించిన ఎస్ పి ఎల్ టి ఓ నరసయ్యను డాక్టర్ అంబేద్కర్ జాతీయ ప్రతిభ అవార్డుకు ఎంపిక చేసినట్లుగా ఎస్ పి ఎల్ టి ఓ అధ్యక్షులు పి నాగయ్య డాక్టర్ నరసయ్యకు తెలియజేశారు. చిన్న నరసయ్య ఎంఎస్సీ ,ఎం ఫీల్, పీహెచ్డీ చేశారు .2005 లో ఎంఎస్సీ పూర్తి చేసి 2007- 11 మధ్యకాలంలో ఎస్ కే డి యూనివర్సిటీ నుంచి ఎంఫిల్ పట్టా పొందారు. 2016లో సీఎంజే యూనివర్సిటీ నుంచి వృక్షశాస్త్రంలో డాక్టరేట్ పట్టా పొందారు .2011 నుంచి 2018 వరకు గిద్దలూరు లోని ఎస్వీ డిగ్రీ కళాశాలలో వృక్ష శాస్త్ర అధ్యాపకులుగా పనిచేశారు. 2019 నుండి ఇప్పటివరకు కొమరోలు లోని శ్రీ ప్రగతి జూనియర్ కళాశాలలో వృక్షశాస్త్ర అధ్యాపకులుగా పనిచేస్తున్నారు. 2005లో డాక్టర్ నరసయ్య ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీని స్థాపించి అనేక సామాజిక సేవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. కరోనా సమయంలో గిద్దలూరు, పొదిలి ,కృష్ణం శెట్టి పల్లె ,తదితర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు హైదరాబాద్ వారి సహకారంతో ఆక్సిజన్ కాన్సన్ ట్రేటర్స్ ను, కరోనా కిట్లను అందజేసి వైద్యాధికారులతో రోగులతో అభినందనలు ప్రశంసలు పొందారు. గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న పేద ప్రజలకు నిత్యవసర సామాగ్రిని అందిస్తూ మదర్ తెరిసా సూక్తి మానవసేవే మాధవసేవ ను ఆచరిస్తున్నారు. 2022 ఆగస్టు 15 తేదీన సీనియర్ సిటిజన్ కేర్ సెంటర్ ను కసినేపల్లిలో ఏర్పాటుచేసి 23 మంది సీనియర్ సిటిజెన్లకు అప్పటినుంచి ఇప్పటివరకు ప్రతిరోజు మధ్యాహ్నం భోజన సౌకర్యాలు కల్పిస్తూ వారిని ఆదుకుంటున్నారు .దీనితో కొమరోలు మండలం తో పాటు పలు ప్రాంతాల నుంచి నరసయ్యకు అభినందనలు ప్రశంసలు వెలువెత్తుతున్నాయి. తన విద్యార్హతలు ,తాను చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి తనకు డాక్టర్ అంబేద్కర్ జాతీయ ప్రతిభా అవార్డు కు ఎంపిక చేసిన ఎస్ పి ఎల్ టి ఓ అధ్యక్షులు నాగయ్యకు ,ఆ ఆర్గనైజేషన్ సభ్యులకు డాక్టర్ బిజం చిన్న నరసయ్య హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నారు.

## ఇంటర్ ఫలితాల్లో సిఎస్పురం కేజీబీవీ ప్రభంజనం





**చంద్రశేఖరపురం, పెన్ పవర్ ఏప్రిల్ 13**

చంద్రశేఖరపురం మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్మీడియట్ విద్యార్థినీలు శనివారం విడుదలైన ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు ఈ సందర్భంగా కేజీబీవీ ప్రిన్సిపాల్ షేక్ రేష్మ మాట్లాడుతూ ఈరోజు విడుదలైన ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సరం పరీక్షా ఫలితాల్లో కేజీబీవీ విద్యాలయంలో చదివిన విద్యార్థినీలు ప్రథమ సంవత్సరం ఫలితాల్లో బైపిసి విభాగంలో కె. సునీత 440 మార్కులకు గాను 400 మార్కులు సాధించి ప్రథమ స్థానం, ఖ్యిసర్ 352 మార్కులతో ద్వితీయ స్థానం, అమూల్య 331 మార్కులతో తృతీయ స్థానం, శరణ్య 325 మార్కులతో చతుర్ధ స్థానం లో ఉత్తీర్ణత సాధించారు అలాగే రెండవ సంవత్సరం ఫలితాల్లో బైపీసీ విభాగంలో కె.హరిక 1000 మార్కులకు గాను 908 మార్కులు సాధించి ప్రథమ స్థానం, జి. విమల 835 మార్కులతో ద్వితీయ స్థానం, వై. అభిగల్ 820 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచి మంచి ఫలితాలు సాధించారని తెలిపారు. ప్రథమ సంవత్సరంలో 18 మంది విద్యార్థినీలు పరీక్షలు వ్రాయగా 13 మంది విద్యార్థినిలు 72 శాతంతో ఉత్తీర్ణతను సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 18 మంది విద్యార్థినిలు పరీక్షలు రాయగా 14 మంది విద్యార్థినిలు 66 శాతంతో ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా కేజీబీవీ విద్యార్థినిలు ఇంటర్మీడియట్ పరీక్షల్లో అద్భుత ఫలితాలు కనబరుస్తూ మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినులను కేజీబీవీ ప్రిన్సిపాల్ షేక్ రేష్మ, కేజీబీవీ అధ్యాపకులు, గ్రామస్తులు అభినందించారు.

## శ్రీరామనవమి పండుగ సందర్భంగా కూచిపూడి నృత్య ప్రదర్శన

**కళాకారులను అభినందించిన గ్రామస్తులు**



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ ఏప్రిల్ 13**

శ్రీరామనవమి పండుగ సందర్భంగా కోవిలంపాడు గ్రామంలో శ్రీ సీతారామ లక్ష్మణ స్వామి దేవస్థానం దగ్గర సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా ఆలయ కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో కూచిపూడి అకాడమీ బృందంచే కూచిపూడి నాట్య నృత్య ప్రదర్శన సాంస్కృతిక కార్యక్రమంను నిర్వహించారు. కూచిపూడి నృత్య ప్రదర్శన ను వీక్షించిన గ్రామ ప్రజలు కళాకారులను అభినందించారు. రమణీయం కూచిపూడి నాట్యం, చిన్నారుల నృత్యం అత్యంత రస రమ్య మధురముగా సాగిన కూచిపూడి నృత్య ప్రదర్శన ప్రేక్షకులను అలరించాయి. ఈ కార్యక్రమంలో కూచిపూడి నృత్యం అభినయం వారి హావాభావావాలు ప్రేక్షకులను కనువిందు చేశాయి. వారి కళా పోషన అధ్యంతం తిలకించేలా ప్రేక్షకులను కనువిందు చేశాయి ముఖ్యంగా శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవ కూచిపూడి నృత్యం నటన అద్భుతంగా చేసిన కళాకారులను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ నిర్వాహకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జస్టిస్ నాగేశ్వరరావును సన్మానించిన పాములపాటి



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ ఏప్రిల్ 13**

శ్రీశైలం మల్లన్న స్వామి సన్నిధిలో నూతనముగా నిర్మించిన కాకతీయ కమ్మవారి అన్నదాన సత్రం మరియు దండా బ్రహ్మానందం లక్ష్మీ రాజ్యం కళ్యాణ మండపం ప్రారంభోత్సవ కార్యక్రమంలో శ్రీ నారాయణస్వామి దేవస్థాన మాజీ చైర్మన్ పాములపాటి మాధవ ప్రసాద్ పాల్గొన్నారు ఈ సందర్భంగా భారత సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వరరావు ను కర్ణాటక కమ్మ సంఘం అధ్యక్షులు గారిపాటి రామకృష్ణ తో కలిసి స్వామివారి శేష వస్త్రంతో సన్మానించి శ్రీ నారాయణస్వామి చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పాములపాటి మాధవ ప్రసాద్ మాట్లాడుతూ జస్టిస్ లావు నాగేశ్వరరావు ను శ్రీ నారాయణస్వామి దేవస్థానం మరియు మిట్టపాలెం కాకతీయ కమ్మ సత్రంను సందర్శించాలని కోరానని, తప్పకుండా వస్తానని చెప్పారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దండా బ్రహ్మానందం, బొల్లినేని కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో సత్తా చాటిన ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులు

### వసతి గృహ సంక్షేమ అధికారి రామా నాయక్.







**పెన్ పవర్, కంభం ఏప్రిల్ 13:**

కంభం ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ కళాశాల బాలుర వసతి గృహం విద్యార్థులు ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఉన్నతమైన మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించడం జరిగింది. కంభం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివిన విద్యార్థులు కార్పొరేట్ కాలేజీల స్థాయిలో హాస్టల్ నందు చదివి మంచి మార్కులు సాధించడం గర్వకారణంగా ఉందని వసతి గృహ సంక్షేమ అధికారి రామా నాయక్ వెల్లడించారు. ఎస్ అనిల్ 947 బి సతీష్ 929 రాకేష్ 928 బి రవి 921 వి ఆగస్టాన్ 914 మార్కులు 1000 మార్కులకు గాను ప్రతి ఒక్కరూ మంచి మార్కులు సాధించి ప్రభుత్వ వసతి గృహానికి మంచి పేరు ప్రతిష్టలు తెచ్చారని ఆయన అన్నారు .ప్రభుత్వ కాలేజీలో చదివిన విద్యార్థులు మంచి మార్కులు సాధించడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. మంచి మార్కులతో పాసై మండల టాపర్లుగా నిలిచి కళాశాలకు హాస్టల్ కు మంచి పేరు సాధించిన విద్యార్థులందరికీ వసతి గృహ సంక్షేమ అధికారి రామా నాయక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## శ్రీ నెమలిగుండ్ల రంగనాయకస్వామి వారి బ్రహ్మోత్సవల్లో పాల్గొన్న మాజి ఎమ్మెల్యే అన్నా దంపతులు





**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 13**

రాచర్ల మండలం జెల్లీవారి పుల్లల చెరువు గ్రామ సమీపన నాలమల్లకీకారణ్యంలో వెలసిన భక్తుల కొంగుబంగారం ఈ ప్రాంత వాసుల ఇలవేల్పు శ్రీ నెమలిగుండ్ల రంగనాయకస్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం జరిగిన శ్రీ స్వామి వారి కళ్యాణమహోత్సవనికి గిద్దలూరు మాజీ శాసనసభ్యులు అన్నా రాంబాబు సతీమణి దుర్గాకుమారి దంపతులు పాల్గొని స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు . అలయకమిటీ అన్నా దంపతులకు అలయమర్యాదలతో స్వాగతం పలికారు. నెమలి గుండ్లరంగస్వామి వారిఇంటి ఇలవేల్పు. స్వామి వారి కల్యాణంలో పట్టువస్త్రాలు సమర్పించిన అన్నాకు వేద పండితులు వేదాశీస్సులు అందజేసి తీర్ధ ప్రసాదాలను నొసంగారు ఆయనవెంట వైకాపా నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు

# కొమరోలు మండలానికి మంచి గుర్తింపు తెచ్చిన పసుపులేటి సౌమ్యశ్రీ

***ఇంటర్ ఫస్టియర్ పరీక్ష ఫలితాలలో 470 మార్కులకు 465 మార్కులు సాధించిన సౌమ్యశ్రీ.***

***విజయవాడలోని నారాయణ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న సౌమ్యశ్రీ.***

***సౌమ్య శ్రీ అభినందిస్తున్న తల్లిదండ్రులు, పలువురు విద్యావేత్తలు.***



**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 13**

ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో మంచి ప్రతిభ కనబరిచి అత్యధిక మార్కులు సాధించి కొమరోలు మండలానికి మంచి గుర్తింపు తెచ్చిన పసుపులేటి సౌమ్యశ్రీని ఆమె తల్లిదండ్రులు ,మండలంలోని విద్యావేత్తలు అభినందిస్తున్నారు.సౌమ్యశ్రీ తండ్రి పసుపులేటి వెంకటేశ్వర్లు కొమరోలు లోని మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఐఎస్ కోఆర్డినేటర్ గా పనిచేస్తున్నారు. సౌమ్యశ్రీ ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు కొమరోలు లోని సర్వైట్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో విద్యను అభ్యసించింది.బాల్యం నుంచి చదువులో చురుకుగా రాణిస్తూ అన్ని తరగతులలో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణులు అవుతూ వచ్చింది. అత్యధిక మార్కులతో పదవ తరగతి పూర్తి చేసుకున్న సౌమ్యశ్రీ ఇంటర్మీడియట్ కోర్సు కోసం విజయవాడ భవానిపురం లోని నారాయణ కళాశాలలో ఎంపీసీ గ్రూపులో చేరింది .కళాశాల స్థాయిలో నిర్వహించిన అన్ని పరీక్షలలో మంచి మార్కు సాధిస్తూ కళాశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం నుంచి ప్రశంసలు అందుకుంటూ వస్తున్నది.కాగా గత నెలలో నిర్వహించిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల లో మంచి ప్రతిభ కనపరిచి పరీక్షలు రాసింది.ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలు శనివారం వెలడయ్యాయి .ఆ ఫలితాలలో పసుపులేటి సౌమ్యశ్రీ 470 మార్కులకు 465 మార్కులు సాధించింది. అయితే ఆ మార్కులు సౌమ్యశ్రీని సంతృప్తి పరచలేదు. మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన సౌమ్యశ్రీని ఆమె తల్లిదండ్రులు, కొమరోలు మండలంలోని విద్యావేత్తలు, విద్యాధికారులు ,ఉపాధ్యాయులు, విద్యాశాఖ కార్యాలయంలో డేటా ఆపరేటర్ గా పనిచేస్తున్న రవీంద్ర రెడ్డి, సి ఆర్ పి లు పుల్లయ్య, రామాంజి, ఆదినారాయణ, ఆంజనేయులు ,ఐ ఈ ఆర్టి లు శ్రీనివాసరెడ్డి ,సరస్వతి ప్రత్యేకంగా అభినందిస్తూ సౌమ్యశ్రీ కొమరోలు మండలానికి మంచి గుర్తింపు సాధించిపెట్టిందని కొని ఆడారు.

# కోవిలంపాడులో ఘనముగా శ్రీరామనవమి వేడుకలు

### వైభవంగా సీతారాముల కళ్యాణం, గ్రామోత్సవం






**చంద్రశేఖరపురం, పెన్ పవర్ ఏప్రిల్ 13**

చంద్రశేఖరపురం మండలం కోవిలంపాడు గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో శ్రీరామనవమి పండుగ సందర్భంగా సీతారామ కళ్యాణ మహోత్సవ వేడుకలు ఘనముగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవం సందర్భంగా దేవస్థానంలో గణపతి శ్రీ సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయస్వామి ప్రతిష్ట విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సీతా రామచంద్ర స్వాములవారిని ప్రత్యేక అలంకరణలతో కళ్యాణ మహోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు పట్టు వస్త్రాలు సమర్పించారు. భాజా భజంత్రీలు, వేద పండితులు మంకాల ప్రసాద్ శర్మ వేదమంత్రోచ్చారణాల మధ్య ముత్యాల తలంబ్రాలతో కళ్యాణం వైభవముగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణం అంతా రామ నామస్మరణతో మార్మోగిపోయింది. సీతారామచంద్ర స్వామి కళ్యాణ వేడుకల ఘట్టాన్ని భక్తులు వీక్షించారు. అనంతరం భక్తులు సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఉదయము భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అల్పాహార విందును నీటి సంఘం అధ్యక్షులు దొనపాటి హైమావతి మోహన్ రెడ్డి ఏర్పాటు చేశారు మధ్యాహ్నం తవ్వా శేషయ్య మరియు కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. అనంతరం సాయంత్రం శ్రీ సీతారామ లక్ష్మణ స్వామి వార్ల ప్రతిష్ట విగ్రహాలను ట్రాక్టర్ పై ప్రత్యేకంగా అలకరించి మంగళ వాయిద్యాల మధ్య గ్రామోత్సవము అత్యంత వైభవంగా నిర్వహించారు తదుపరి రాత్రి కి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు అమడసాని బాలకేశవరెడ్డి కుటుంబ సభ్యులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమమును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దొనపాటి మోహన్ రెడ్డి, అమడసాని బాలకేశవరెడ్డి, దుగ్గిరెడ్డి జయ రెడ్డి, జిల్లెల్ల నారాయణరెడ్డి, దొనపాటి మాధవ, దుగ్గిరెడ్డి పిచ్చిరెడ్డి, దుగ్గి రెడ్డి రాము, దుగ్గిరెడ్డి వెంగళ రెడ్డి, ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాలలో చైత్ర పుట్టినరోజు వేడుకలు




**పొన్నలూరు పెన్ పవర్ ఏప్రిల్ 13**

స్థానిక గిరిజన ఆశ్రమ పాఠశాలలో పొన్నలూరు పంచాయతీ సెక్రెటరీ ముప్పరాజు నారాయణ కుమార్తె చైత్ర మొదటి పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి విద్యార్థినీ విద్యార్థులకు పంచిపెట్టారు.ఈ సందర్భంగా పంచాయతీ సెక్రటరీ నారాయణ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్డులు బాగా చదివి ఉన్నత స్థానానికి చేరుకోవాలని తల్లిదండ్రులకు మంచి పేరుప్రతిష్టలు తీసుకునిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి మాధవరావు, సిద్దార్థ బాబు, డి జయ రావు ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉమా మనోవికాస కేంద్రానికి ఫ్యామిలీ క్లబ్ వితరణ




**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు ఏప్రిల్ 13**

ఫ్యామిలీ క్లబ్ సభ్యులు తమ 43వ మాస సేవా కార్యక్రమాన్ని ఆదివారం ఒంగోలులో ని ఉమా మనోవికాస కేంద్రంలో నిర్వహించారు. ఫ్యామిలీ క్లబ్ అధ్యక్షులు పొట్టి వీర రాఘవరావు అధ్యక్షతన ఉమా మనోవికాస కేంద్రం లోని 70 మంది మానసిక ఎదుగుదల లేని విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ లు అందజేసి, ఉదయం అల్పాహారాన్ని ఏర్పాటుచేసి, పండ్లను పంపిణీ చేశారు. ఉమా మనోవికాస కేంద్రానికి ఒక నెలకు సరిపడా బియ్యం, పప్పు, నూనె తదితర నిత్యావసర సరుకులను అందించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పొట్టి వీర రాఘవ రావు మాట్లాడుతూ సమాజంలో ఎన్నో కుటుంబాల్లోని మానసిక స్థితి సరిగా లేని పిల్లలను తమ అక్కున చేర్చుకొని వారికి కావలసిన మానసిక పరివర్తన బ్రెయిన్ డెవలప్మెంట్ కొరకు విద్యాబుద్ధులను అందిస్తూ వారిని సాధారణ పౌరులుగా తీర్చిదిద్దడానికి ఉమా మనోవికాస కేంద్రం నిర్వాహకులు ఎంతో కృషి చేస్తున్నారని అభినందించారు. సేవా కార్యక్రమాలు నిర్వహించి వారికి చేదుడుగా ఉన్నామని తెలిపారు. మడనూరు గ్రామంలోని గో సంరక్షణ శాలకు ప్రతినెలా గోవుల దాణా పంపడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఫ్యామిలీ క్లబ్ అధ్యక్షులు పొట్టి వీర రాఘవరావు, సభ్యులు పి. విజయకృష్ణ, శిఘాకొల్లి ఫణిరాజ్, తాళ్లూరి శ్రీను, టి. పాండురంగారావు, బైసాని శ్రీనివాసరావు, బివికే రమేష్, కే. చంద్ర మౌళి, నూకల వేంకటేశ్వర గుప్తా, తుమ్మపూడి సత్యనారాయణ, శ్రీనివాసరావు, ఉమా మనోవికాస కేంద్రం నిర్వాహకులు పాల్గొన్నారు.

## లోకేశ్ సంస్కరణలతోనే ఇంటర్ లో ఉత్తీర్ణతా శాతం పెరుగుదల

– మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 13**

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేశ్ విద్యా శాఖలో తెచ్చిన సంస్కరణలకు ఇంటర్ ఫలితాలే నిదర్శనం అని,లోకేశ్ చేతిలో రాష్ట్ర విద్యార్థుల భవిష్యత్ సురక్షితంగా ఉంటుందని మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి స్పష్టం చేశారు.ఆదివారం నాడు ప్రకాశం జిల్లా కొండపి ఎస్సీ బాయ్స్ హాస్టలులో మంత్రి ఆకస్మిక తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా హాస్టల్ పరిసరాలు, విద్యార్థుల రూమ్ లు పరిశీలించారు. అనంతరం మంత్రి స్వామి మాట్లాడుతూ.. పేదల విద్య కోసం తమ ప్రభుత్వం ఎంత ఖర్చునైనా భరిస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి అన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రూ. 143 కోట్లతో సంక్షేమ వసతి గృహాలకు మరమ్మతులు చేస్తున్నామని, విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం, సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు. గత పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా ఇంటర్ లో ఉత్తీర్ణత శాతం పెరిగిందన్నారు.లోకేశ్ విద్యా శాఖలో తెచ్చిన సంస్కరణలకు ఇంటర్ ఫలితాలే నిదర్శనం అన్నారు. లోకేశ్ చేతిలో రాష్ట్ర విద్యార్థుల భవిష్యత్ సురక్షితంగా ఉంటుందని మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి స్పష్టం చేశారు.

## ఇంటర్ ఫస్టియర్ ఫలితాలలో ప్రతిభ చూపిన అల్లినగరం విద్యార్థిని షేక్ రియాజున్.

**రియాజ్ కు అభినందనలు తెలిపిన గోల్కొండ బ్రదర్స్ బంధుమిత్రులు.**

**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 13**



అల్లినగరం గ్రామానికి చెందిన స్వర్గీయ శాఖ అబ్దుల్ రెహ్మాన్ చిన్న కూతురు షేక్ రియాజున్ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాలలో మంచి మార్కులు సాధించి పలువురి తో అభినందనలు పొందుతున్నది. షేక్ రియాజున్ ఒంగోలులోని నారాయణ కళాశాలలో (ఎన్ 120) గత ఏడాది మొదటి సంవత్సరం కోర్సులో చేరి బైపిసి గ్రూపు తీసుకున్నది. అప్పటినుంచి కష్టపడి చదువుతూ కళాశాల నిర్వహించిన అన్ని పరీక్షలలో మంచి మార్కులు సాధిస్తూ కళాశాల యాజమాన్యం, అధ్యాపకుల నుంచి అభినందనలు పొందుతూ వచ్చింది .కాగా గత నెలలో జరిగిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలలో అత్యంత ప్రతిభ కనబరచి 440 మార్కులకు 426 మార్కులు సాధించింది. దీనితో నారాయణ కళాశాల యాజమాన్యం ,అధ్యాపకులు రియాజున్ ను అభినందించారు. అల్లినగరం గ్రామానికి చెందిన రియాజ్ తల్లి సొధాని బేగం, మేనమామలైన గోల్కొండ బ్రదర్స్. బంధుమిత్రులు రియాజున్ ను అభినందిస్తూ, ద్వితీయ సంవత్సరంలో కూడా మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి తమ అందరితోపాటు గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు సాధించి పెట్టాలని ఆకాంక్షించారు. రియాజున్ పదవ తరగతి ఒంగోలులోని హైస్కూల్లో పూర్తిచేసి, తండ్రి అకాల మృతితో పుట్టెడు దుఃఖంలో ఉంటూ , తండ్రి ఆశయాలే ఆశీర్వాదాలుగా భావించి కష్టపడి చదివి గత ఏడాది నిర్వహించిన పబ్లిక్ పరీక్షలలో 600 మార్కులకు 575 మార్కులు సాధించి పలువురితో అభినందనలు పొందింది.

## జిల్లా ఎస్ పి దామోదర్ ను కలసిన మల్లికార్జున రావు

**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 13**

ప్రకాశం జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఏ ఆర్ దామోదర్ ను శనివారం నాడు పొదిలికి చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త పగడాల మల్లికార్జునరావు మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా మల్లికార్జున రావు ఎస్ పి దామోదర్ కు పంచముఖ రుద్రాక్ష మాల, శ్రీశైల భ్రమరాంబికా దేవి కుంకుమార్చన కుంకుమ, అలాగే ప్రముఖ పుణ్యక్షేత్రమైన పూరి జగన్నాథుడి చిత్రపటాన్ని, శ్రీకాళహస్తి స్వామి ఉత్తరీయాన్ని బహుకరించారు అనంతరం ఎస్ పి పి దామోదర్ ఆధ్యాత్మికవేత్త మల్లికార్జున రావు ను శాలువాతో సన్మానించారు.




# ఇంటర్ పరీక్ష ఫలితాలలో ప్రతిభ కనబరిచిన రాజుపాలెం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం బాలికలు

*ద్వితీయ సంవత్సరం ఫలితాలలో 907 మార్కులు సాధించిన పీవీ రేణుక.*

*ప్రథమ సంవత్సరం ఫలితాలలో 405 మార్కులు సాధించిన పీవీబీ ఐశ్వర్య.*

*ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో మంచి మార్కులు తో ఉత్తీర్ణులైన బాలికలను అభినందించిన ఎస్ఓ రోజ్ సులోచన.*













**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 13**

ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో కొమరోలు మండలం రాజుపాలెం లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం బాలికలు మంచి ప్రతిభ కనబరిచారు. ఆ విద్యాలయం నుంచి ఇంటర్మీడియట్ పరీక్షల సందర్భంగా మొదటి సంవత్సరం విద్యార్థులు 39 మంది పరీక్షలు రాయగా ,వారిలో 25 మంది ఉత్తీర్ణులయ్యారు. అలాగే ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 35 మంది విద్యార్థులు హాజరుకాగా వారిలో 29 మంది ఉత్తీర్ణులయ్యారని కేజీబీవీ ఎస్ ఓ రోజ్ సులోచన తెలిపారు. కేజీబీవీ కి చెందిన పీవీబి ఐశ్వర్య మొదటి సంవత్సరం ఫలితాలలో 470 మార్కులకు 405 మార్కులు సాధించారు .అలాగే ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాలలో పివి రేణుక 1000 మార్కులకు 907 మార్కులు సాధించి తమ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయానికి మంచి పేరు ప్రఖ్యాతలు సాధించి పెట్టారని ఆమె మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు అందరిని అభినందించారు.

# గిద్దలూరు మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్‌గా షేక్ హసీనా ఎంపిక

*కొమరోలు మండలం హనుమంతు రాయును పల్లె గ్రామానికి చెందిన షేక్ హసీనా*

*తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ నాయకురాలిగా చలామణి అవుతున్న హసీనా*

*గత సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషిచేసిన హసీనా*

**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 13**



కొమరోలు మండలం హనుమంత రాయునిపల్లి గ్రామానికి చెందిన షేక్ హసీనాకు గిద్దలూరు మార్కెట్ యార్డ్ కమిటీలో డైరెక్టర్ పదవి వరించింది. హనుమంతురాయనిపల్లె గ్రామానికి చెందిన షేక్ హసీనా తెలుగుదేశం పార్టీలో ముస్లిం మైనార్టీ నాయకురాలుగా చలామణి అవుతూ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ వస్తున్నారు. హసీనా భర్త స్వర్గీయ ఖాజావలి ఇండియన్ ఆర్మీలో పనిచేసే పదవి విరమణ చేశారు. గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికలలో షేక్ హసీనా అప్పటి గిద్దలూరు శాసనసభ అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి ,ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసుల రెడ్డి గెలుపుకు విశేషంగా కృషి చేశారు. పార్టీలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ మహిళల ఓట్లను ఆకర్షిస్తూ అభ్యర్థుల విజయానికి తన వంతుగా కృషి చేశారు .పార్టీ అభివృద్ధికి ,అభ్యర్థుల విజయానికి హసీనా చేసిన సేవలను, కృషిని గుర్తించిన గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి హసీనా ను గిద్దలూరు మార్కెట్ యార్డు డైరెక్టర్ పదవికి ఎంపిక చేస్తూ పార్టీ అధిష్టానానికి సిఫారసు చేశారు. ఆ మేరకు పార్టీ అధిష్టానం హసీనాకు గిద్దలూరు మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ పదవి కల్పించింది. పార్టీకి చేసిన సేవలకు అభ్యర్థుల విజయానికి చేసిన కృషి గుర్తింపుగా తనకు గిద్దలూరు మార్కెట్ యార్డు కమిటీ డైరెక్టర్ పదవి కల్పించడం హర్షనీయం అని అంటూ ,తనకు డైరెక్టర్ పదవి కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ కు ఆమె ధన్యవాదాలు తెలిపారు .తనకు మార్కెట్ యార్డు పదవి కల్పించేందుకు విశేషంగా కృషి చేసిన గిద్దలూరు శాసనసభ్యులు అశోక్ రెడ్డికి హసీనా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. హసీనాకు మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ పదవి కల్పించడం పట్ల మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముత్తుముల సంజీవరెడ్డి ,తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్, మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బిజ్జాల తిరుమలరెడ్డి తదితర నేతలు హసీనాకు ధన్యవాదాలు తెలిపారు. కాగా తాను గిద్దలూరు మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ బైలడుగు బాలయ్యతో పాటు మార్కెట్ యార్డ్ కమిటీ సభ్యులతో కలిసి మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తానని హసీనా ప్రకటించారు. హనుమంత రాయిని పల్లి గ్రామానికి చెందిన షేక్ హసీనాకు గిద్దలూరు మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ పదవి లభించడం పట్ల ఆ గ్రామం ప్రజలు, హసీనా బంధువులు హర్షం వ్యక్తం చేస్తూ గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి కి, కొమరోలు మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముత్తుముల సంజీవరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజారోగ్యమే అందరి ధ్యేయం కావాలి

## ఆర్ఎంపీ డాక్టర్ల సంఘం జిల్లా నాయకులు డాక్టర్ ఇమామ్ సా

**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 13**




ప్రజారోగ్యమే అందరి ధ్యేయం కావాలని ఆర్ఎంపీ డాక్టర్ల సంఘం జిల్లా నాయకులు డాక్టర్ సయ్యద్ ఇమామ్ సా అన్నారు శ శనివారం నాడు పట్టణంలోని చిన్న బస్టాండ్ సెంటర్లో గల రమేష్ హాస్పిటల్ లో అవగాహన సదస్సు జరిగింది ఈ సదస్సుకు ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ సందీప్, యూరాలజీ డాక్టర్ రవితేజ లు ముఖ్య అతిథులుగా విచ్చేశారు సమావేశంలో డాక్టర్ ఇమాంస మాట్లాడుతూ ప్రజలే దేవుళ్ళు, సమాజమే దేవాలయం అనే భావన వైద్యుల్లో గట్టిగా నిలవాలన్నారు. వైద్యం కోసం వచ్చే ప్రతి రోగికి తమ శక్తి మేరకు వైద్య సేవలు అందించాల్సి ఉందన్నారు సమాజాభివృద్ధిలో వైద్యులు తమ వంతు పాత్ర పోషించాలని ఇమాంస సూచించారు ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి వైద్యులు నారాయణ, భాస్కర్, కాశయ్య లతోపాటు పొదిలి కొనకనమిట్ల మరిపూడి మండలాల కు చెందిన పలువురు ఆర్ఎంపి వైద్యులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో ఆక్స్ ఫర్డ్ విద్యార్థులు ప్రభంజనం







**కనిగిరి ఆర్సీఇంచార్జి పెన్ పవర్ ఏప్రిల్ 13**

శనివారం విడుదలైన ఏపీ ఇంటర్ పరీక్షా ఫలితాల్లో

కనిగిరి బిఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించినట్లు చైర్మన్ ఉన్నం భాస్కరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో టౌన్ ఫస్ట్ టాప్ 470 మార్కులకు గాను సి హెచ్ రిత్విక్ 465 , టౌన్ సెకండ్ ఎన్ భువన 470 మార్కులకు గాను 464 – షేక్ వదూద్, వి. శ్రీరామ్, కె. రిషిత సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం బైపిసి విభాగంలో టౌన్ టాప్ డి నాగ గంగ 440 మార్కులకు గాను 434 మార్కులతో స్టేట్ ఫోర్త్ ర్యాంక్ సాధించారు. అలాగే 460 సాధించిన వారు – 10 మంది. 450 సాధించిన వారు – 23 మంది. 430 సాధించిన వారు – 40 మంది. 400 సాధించిన వారు – 72 మంది సాధించారని తెలిపారు. ఇంతటి అద్భుతమైన ఫలితాలను సాధించిన విధ్యార్థిని విద్యార్థులకు, అసాధారణ పలితాలకు కృషి చేసిన ఉపాధ్యాయ, ఉపాధ్యాయ, ఉపాధ్యాయులకు కరెస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు , డైరెక్టర్లు బాలభాస్కర్, నరేంద్ర, షియాజ్, రాంబాబు తదితరులు ప్రత్యేకంగా అభినందించారు.

# రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అశోక్ రెడ్డి






**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 13**

ప్రకాశం జిల్లా, రాచర్ల మండలం జెపి.చెరువు గ్రామ సమీపంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి వారి బ్రహ్మోత్సవాలు శనివారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈనెల 14వ తేదీ వరకు ఈ బ్రహ్మోత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ఆదేశాలతో ఆలయప్రాంతంలో అధికారులు భక్తులకు సకల సౌకర్యాలు ఏర్పాట్లు చేశారు. శనివారం ఆలయంలో అంకురార్పణ కార్యక్రమం వేద మంత్రోచ్చారణల మధ్య ఆర్చకులు ప్రారంభించారు. ఉదయం 5 గంటల నుంచే భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు క్యూ కట్టారు , దీంతో అధికారులు భక్తులకు సర్వదర్శనం ఏర్పాట్లు చేశారు . ఈ నేపథ్యంలో మొదటి రోజు శనివారం బ్రహ్మోత్సవాలలోగిద్దలూరు ఎమ్మెల్యే ఎమ్మెల్యే అశోక్ రెడ్డి సతీమణి పుష్పలీల లు నెమలి గుండ్ల రంగన్ని దర్శించుకున్నారు ఈసందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే దంపతులకు పూర్ణకుంభం తో ఈవో, అధికారులు మేళా తాళాలతో ఘన స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు స్వామివారి దండను శేషవస్త్రాల బహుకరించి , ఎమ్మెల్యే దంపతులకు వేదాశీస్సులు అంద జేశారు. అనంతరం ఎమ్మెల్యే అశోక్ రెడ్డి భక్తులకు అందుతున్న సదుపాయాలను ఏర్పాట్లను పర్యవేక్షించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన ఉచిత మెడికల్ క్యాంపును ప్రారంభించారు. ఆదివారం శ్రీ నెమలిగుండ రంగనాయక స్వామి కళ్యాణ మహోత్సవం ఉన్న నేపథ్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాచర్ల మండలం తెలుగుదేశం నాయకులు ఆలయ కమిటీ సభ్యులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ న్యాయవాది షబ్బీర్ ను సన్మానించిన ముస్లిం వెల్ఫేర్ సభ్యులు



**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 13**

స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ప్రభుత్వ న్యాయమాదిగా నియమితులైన షేక్ షబ్బీర్ కు ఘన సన్మానం జరిగింది శనివారం నాడు పొదిలిలో న్యాయవాది షేక్ షబ్బీర్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఏ జి పి గా నియమితులు అయినందున ఆ సందర్భాన్ని పునస్కరించుకొని జిల్లా ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శాలువాతో సన్మానించారు.

## నరేష్ రెడ్డి కి ఉత్తమ సేవలకు జాతీయ ప్రతిభ అవార్డు

**అవార్డును అందజేసిన మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్**



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ ఏప్రిల్ 13**

చంద్రశేఖరపురం పట్టణంలోని ఓం శ్రీ పరాశక్తి తల్లి ట్యూషన్ పాయింట్ మరియు కోచింగ్ సెంటర్ ట్రైనర్ మరియు (ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం ప్రకాశం జిల్లా అడ్వైసర్ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్) ముత్యాల నరేష్ రెడ్డి ఉత్తమ సేవలను గుర్తించి గుంటూరులో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ ప్రతిభ అవార్డును మాజీ విద్యా శాఖ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తమ్ముడు ముక్కు నారాయణరెడ్డి, నేషనల్ ప్రెసిడెంట్ కె. ఎస్. లక్ష్మణ్ మరియు విశిష్ట అతిథులు పాల్గొని సన్మానించి అవార్డు మరియు సర్టిఫికెట్ అందజేశారు.

## ఘనంగా మట్టల ఆదివారం





**దర్శి: ఏప్రిల్ 13 పెన్ పవర్**

మండలంలో కర్టిస్ మెమోరియల్ తెలుగు బాప్టిస్ట్ టౌన్ చర్చినందు సండే స్కూల్ పిల్లలచే బట్టల ఆదివారాన్ని ఘనంగా నిర్వహించారు. సండే స్కూల్ పిల్లలు పురవీధులలో పలు ఏసుప్రభు గూర్చిన మాటలు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ప్రజలను ఆకట్టుకుంది. ర్యాలీ అనంతరము చర్చి ఆవరణములో చర్చి సంఘ పెద్దలు గర్నెపూడి ప్రేమ కిషోర్ కుటుంబం సండే స్కూల్ పిల్లలకు అల్పాహారం. మరియు వివిధ రకాల పెన్నులు పెన్సిళ్ళతోపాటు జామెంట్రీ బాక్స్ చాక్లెట్లను పంపిణీ చేయడం జరిగింది. అనంతరము సంఘ కాపరి డి డి ఎండ్లూరి వాక్యోపదేశం అందించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు కవలకుంట్ల గోవింద ప్రసాద్. దారి వేముల ఎలీషా. మహిళ సంఘం వారు గర్నెపూడి రుతమ్మ. కవలకుంట్ల మార్తమ్మ. గర్నెపూడి. నూనె ప్రియాంక. యూత్ డైరెక్టర్ నూనె హా నోక్. యూత్ పిల్లలు కవలకుంట్ల బాచి. కిరణ్. చింటూ. ప్రిన్స్. కార్తీక్. గోపి. సండే స్కూల్ టీచర్ కవలకుంట్ల అనూష. సండే స్కూల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.... దొనకొండ లో టౌన్ ఏ బీ ఎం చర్చి సండే స్కూల్ పిల్లలచే మట్టల ఆదివారాన్ని ఘనంగా నిర్వహించారు సండే స్కూల్ పిల్లలు పురవీధులలో పలు ఏసుప్రభు గూర్చిన మాటలు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు ర్యాలీ అనంతరము ఏ బి ఎం చర్చి ఆవరణములో చర్చి సంఘ పెద్దలు కే జి ఎస్ రాజు. మల్లెల ఆనంద్ కుమార్ ఆదిమూలపు ప్రభుదాసు సండే స్కూల్ పిల్లలకు అల్పాహారం వివిధ రకాల పెన్నులు పెనుసులతోపాటు జామెంట్రీ బాక్సు స్వీట్లు కేకులు పంపిణీ చేయడం జరిగింది అనంతరం ఏ బి ఎం సంఘ కాపరి డి ప్రభుదాసు వ్యాప్ కోపదేశం అందించారు ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు ఎండి సుధాకర్ నూనె సుధీర్ సండే స్కూల్ టీచర్లు కమిటీ సభ్యులు.

## ఎస్సి బాలికల హాస్టల్ నిర్మాణ

# ప్రతిపాదన పుఃణపరిశీలించాలి

### వైయస్సార్ సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి,ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్.

**ఆర్ సి ఇన్ చార్జ్ యర్రగొండపాలెం పెన్ పవర్ ఏఫ్రియల్ 13**

యర్రగొండపాలెం జడ్పీహెచ్ఎస్‌లోని క్రీడా మైదానంలో ఎస్సీ బాలికల హాస్టల్ నిర్మాణ ప్రతిపాదనను పునఃపరిశీలించాలని కోరుతూ జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారితో ఫోన్ లో ఎమ్మెల్యే తాటిపర్తిచంద్రశేఖర్ మాట్లాడారు. వివిధ గ్రామాల నుండి మరియు ఆర్థికంగా బలహీన వర్గాల నుండి వచ్చే విద్యార్థులకు ఈ పాఠశాల విద్యా కేంద్రంగా ఉందని, చాలా మంది విద్యార్థులు పేద కుటుంబాలకు చెందినవారు మరియు విద్య మరియు శారీరక అభివృద్ధి రెండింటికీ ఈ పాఠశాలపై ఆధారపడతారని తెలిపారు.పాఠశాల ప్రాంగణంలో బహిరంగ ఆట స్థలం విద్యార్థుల దినచర్యలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని, వారికి శారీరక శ్రమతో పాటు క్రీడల వల్ల వారి అభివృద్ధికి తోడ్పడుతుంది కాబట్టి, జడ్పీహెచ్ఎస్ ఆవరణలో ప్రత్యేకంగా పాఠశాల క్రీడామైదానంలో ఎస్సీ బాలికల హాస్టల్‌ను నిర్మించాలని సాంఘిక సంక్షేమ శాఖ యోచిస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందని వివరించారు.విద్యార్థుల సంక్షేమ హాస్టళ్ల స్థాపనకు మేము పూర్తిగా మద్దతిస్తున్నప్పటికీ, ఈ స్థలం ఎంపిక తీవ్ర ఆందోళనకు దారితీసిందని.క్రీడామైదానంలో హాస్టల్‌ను నిర్మించడం వల్ల విద్యార్థులు శారీరక శ్రమలకు అవసరమైన స్థలాన్ని కోల్పోతారని, ఇది వారి ఆరోగ్యానికి మరియు శ్రేయస్సుకు అవసరం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. పాఠశాల మైదానంలో హాస్టల్ ఉండటం వలన పాఠశాల సమయాలలో రవాణా మరియు నిర్వహణ ఆటంకాలు



ఏర్పడవచ్చు.కావున యర్రగొండపాలెంలో నిరుపయోగంగా ఉన్న అనేక ప్రభుత్వ స్థలాలు ఏళ్ల తరబడి ఖాళీగా ఉన్నాయని, వాటిని పరిగణలోకి తీసుకోవాలని కోరుతున్నానని కోరారు. జడిపిహెచ్ యస్ యొక్క ప్రస్తుత మౌలిక సదుపాయాలు, సౌకర్యాలను ప్రభావితం చేయకుండా హాస్టల్‌ను నిర్మించడానికి సరైన ప్రత్యామ్నాయాలు చేపట్టాలని మీరు జోక్యం చేసుకుని, ప్రతిపాదిత ఎస్సీ బాలికల హాస్టల్ స్థలాన్ని పునఃపరిశీలించేలా సంబంధిత అధికారులను ఆదేశించాలని విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. విద్యార్థుల సమగ్రాభివృద్ధికి పాఠశాల క్రీడా మైదానాన్ని పరిరక్షించడం చాలా అవసరం అని ఆయన కోరారు.

## మహిళా మృతి



**పామూరు, పెన్ పవర్,ఏప్రిల్.13.**

భార్యను భర్త చంపిన సంఘటన మండల కేంద్రమైన పట్టణంలోని ప్రశాంతినగర్ లో ఆదివారం మధ్యాహ్నం జరిగింది. యాసారపు రమేష్ భార్య మార్తమ్మ (30) లు కొంతకాలం నుంచి ప్రశాంతినగర్ లో నివాసం ఉంటున్నారు. భర్త రమేష్ తాపీ మేస్త్రిగా పనిచేస్తున్నాడు. వీరికి ఇద్దరు అబ్బాయిలు, అమ్మాయి కలరు. ఆదివారం మధ్యాహ్నం నిద్రిస్తున్న మార్తమ్మ ను భర్త రమేష్ భార్య కర్రతో తీవ్రంగా కొట్టి పరారయ్యాడు. చుట్టుపక్కల వారు గమనించి ఆసుపత్రికి తరలించగా ఆమె మృతి చెందినట్లు వైద్యులు చెప్పారు. సమాచారం అందుకున్న ఎస్సై టీ కిషోర్ బాబు తను సిబ్బందితో సంఘటనలు చేరుకొని పరిశీలించి ఉన్నతాధికారులకు సమాచారం అందజేశారు. కనిగిరి డి.ఎస్.పి సాయి ఈశ్వర్ యశ్వంత్, కనిగిరి సీఐ ఫేక్ కాజావలి సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ఫేక్ కాజావలి తెలిపారు.

## అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించిన అక్షర విద్య సంస్థల అధినేత

### కదిరి బాబురంగారావు




**పామూరు, పెన్ పవర్, ఏప్రిల్ 13**

అక్షర విద్యాసంస్థల్లో ఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రదర్శన కనపరిచిన ఇంటర్మీడియట్ విద్యార్థులను అక్షరా విద్యాసంస్థల అధినేత, కరెస్పాండెంట్ మరియు ప్రిన్సిపల్ కదిరి బాబురంగారావు అభినందించారు. అక్షర జూనియర్ కళాశాల విద్యార్థులు సీనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో షేక్ అకీబ్ 988/1000, నాగి వెంకట అంజలి కుమారి 985/1000, కొర్రపాటి మానస 985/1000, సుంకే వెంకట దిలీప్ ప్రసాద్ 983/1000, పోలేపల్లి సౌమ్య 982/1000, జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో కే. అంజన్ సాయికుమార్ 460/470, మితికల నవీన 460/470, పాతాల నాగమణి 460/470, నల్లబోతుల లక్ష్మీప్రణని 458/470, కదిరి పూజిత 452/470, అదేవిధంగా జూనియర్ ఇంటర్ సి ఈ సి. విభాగంలో యర్రగుంట్ల సౌమ్య 460/470, అత్యుత్తమ ప్రదర్శన కనపరిచిన ఇంటర్మీడియట్ విద్యార్థులను అభినందించి, సత్కరించి అభినందించారు.

# కమణనీయం, రమణీయం నెమలిగుండ్ల రంగడి కళ్యాణం

### గోవిందనామ స్మరణతో మార్మోగిన నలమల్ల గిరులు
### నెమలిగుండ్ల రంగడి కళ్యాణానికి అశేష భక్తులు
### పట్టు వస్త్రాలను సమర్పించిన ఎమ్మెల్యే ముత్తుముల -కళ్యాణానికి భారీ ఏర్పాట్లు
### కళ్యాణాన్ని రమణీయంగా నిర్వహించిన వేదపండితులు




**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 13**

రాచర్ల మండలం జె పి చెరువు గ్రామసమీపంలో నలమల్ల కీకారణ్యంలో గుండ్లకం నది ఒడ్డున స్వయంభువుగా కొలువుదీరి, భక్తుల అభీష్టాలనేరవేరుస్తూ , ఈప్రాంత వాసుల ఇలవేల్పు, భక్తుల కొంగుబంగారం ,నెమలిగుండ్ల రంగనాయక స్వామి బ్రహోత్సవాలలో రెండవ రోజు నెమలిగుండ్ల రంగడి కళ్యాణం అంగరంగ వైభవంగా కమనీయంగా వేదపండితులు నిర్వహించారు. రంగడి కళ్యాణం కనులవిందుచేసింది. మొదట నెమలిగుండ్ల రంగనాయక స్వామిని ఇరువురు దేవేరులను అలంకరించిన పీఠంపై ఉంచి కాళ్యాణ వేదిక వద్దకు మేళతాళాలు, భాజభజంత్రీల,వాయిద్యాలు, భక్తుల గోవిందనామ స్మరణల మధ్య వేంచేపచేసి . కళ్యాణ తంతును అర్చకులు ఆరంభించారు. గణపతి పూజ అనంతరం రంగస్వామి ప్రవర, ఇరువురు దేవేరుల ప్రవరను పండితులు, అర్చకులు కమణీయంగా వల్లించారు. ఈ సందర్భంగా ముత్తుముల అశోక రెడ్డి, పుష్పలీల దంపతులు దేవతామూర్తులకు పట్టువస్త్రాలు సమర్పించారు. ఇకడినుంచే కళ్యాణతంతు ప్రారంభించి మొదట నిర్దేశించిన సమయానికి జీలకర్ర బెల్లం ధారణ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నే స్వామి వారి విశిష్టత ను కండ్లకు గట్టినట్లుగా వేదపండితులు భక్తుల కు వివరిస్తూ మాంగళ్య ధారణ, కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం



తలంబ్రాల కార్యక్రమం అంగరంగవైభవంగ నిర్వహించారు . కళ్యాణం ఆధ్యాన్తం కమణీయంగాసాగింది . రంగడి కళ్యాణం కనులారా తిలకించేందుకు భక్తులు లక్షల సంఖ్యలో రాష్ట్ర రాష్ట్రేతరులు తరలివచ్చారు. జనసందోహం చూస్తుంటే నలమల్ల ఈనిండా అనిపించేవిధంగా అనిపించింది. భక్తుల గోవింద నామస్మరణ , ప్రశాంత ప్రకృతి అందచందాలు , తేనెటీగల ఝుంకారం, పక్షుల కీలకీలరావాలు , మధ్య నెమలిగుండ్ల రంగనాయక స్వామి కల్యాణం అంగరంగ వైభవంగా, కంనీయంగా జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో తరలి రావటంతో ఆలయకమిటీ కట్టుదిట్టంమైన ఏర్పాట్లు చేశారు . ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తుల గోవిందా నామస్మరణలు వేదపండితుల మంత్రోచ్చారణలతో నాలమలగిరులు మార్మోగాయి.

## నేడు అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అష్టాదశ సోపాన పడిపూజ జరుగును

### అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ సభ్యులు

**పామూరు, పెన్ పవర్, ఏప్రిల్ 13**

కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో నేడు స్వామివారి పుట్టినరోజు సందర్భంగా ఉదయం స్వామివారికి అభిషేక కార్యక్రమాలు పూజా కార్యక్రమాలు, మహనివేదన కార్యక్రమం జరుగును. సాయంత్రం స్వామివారికి అత్యంత ప్రీతికరమైనటువంటి అష్టాదశ సోపాన పడిపూజ కార్యక్రమం భజన కార్యక్రమము జరుగును. తదుపరి అందరికీ తీర్థప్రసాద వినియోగ కార్యక్రమం జరుగును. కావున భక్తులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని అయ్యప్ప స్వామి వారి అనుగ్రహానికి పాత్రులు కాగలరు అని భక్తులు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# అనివేటి మండపం నిర్మాణానికి 10లక్షల రూపాయలు విరాళం



**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 13**

శ్రీ అంకమ్మ తల్లి దేవస్థానం అనివేటి మండపం నిర్మాణానికి కీ!!శే.గుత్తా వెంకట నరసింహం, కీ!!శే. దివి ప్రణీత్ చౌదరి జ్ఞాపకార్థం దప్పలంపాడు గ్రామమునకుచెందిన చెరుకూరి రమేష్ బాబు, ధర్మపత్ని అనిత 10 లక్షల రూపాయలు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు యెనిమిరెడ్డి వెంకట రెడ్డి, ఆవుల మాధవరావు, గాండ్ల శ్రీనివాసులకు శనివారం శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో అందజేశారు. ఈ సందర్భంగా వారికి వారి కుటుంబ సభ్యులకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు ఆకాంక్షించారు.

# ఉత్సాహంగా మట్టల ఆదివారం





**కందుకూరు పెన్ పవర్,ఏప్రిల్ 13**

పట్టణం లో సంతోష్ నగర్ లోని విలియం కేరి తెలుగు బాప్టిస్ట్ టౌన్ చర్చ్ ఆధ్వర్యంలో ఘనంగా మట్టల ఆదివారాన్ని నిర్వహించారు. క్రైస్తవులు గుడ్ ఫ్రైడే ముందు వచ్చే ఆదివారం రోజు లోక రక్షకుడు క్రీస్తు యేసును ఘనపరుస్తూ , చిన్నపిల్లలు పెద్దలు ప్రతి ఒక్కరూ మట్టలను చేత పట్టుకుని వీధులలో దేవుని సువార్తను ప్రకటిస్తూ పట్టణంలోని వీధులలో తిరుగుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్ ఏ ప్రతాప్, చైర్మన్ చదలవాడ నాగభూషణం, సెక్రెటరీ సహజనందం, జయరావు,కోటేశ్వరరావు, పీటర్, నాగరాజు ,సింగయ్య, సండే స్కూల్ టీచర్ మెర్సీ మహిత పాల్గొన్నారు.

# అత్యధిక మార్కులు సాధించిన గురుకుల పాఠశాల విద్యార్థీనీలు



**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 13:**

మండలంలోని కంచరగుంట గ్రామ వాస్తవ్యులు మిడసల మల్లికార్జున,మహాలక్ష్మి ల కవల కుమార్తెలు హరిత, హరిణి పెద్దపవని గ్రామంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల సాంఘిక సంక్షేమ కళాశాల నందు ఇంటర్ ద్వితీయ సంవత్సరములో అత్యధిక మార్కులు సంపాదించి కళాశాల ప్రథమ ర్యాంకర్లుగా నిలిచారు. హరిత బైపిసి లో 967 అత్యధిక మార్కులు సంపాదించి ప్రథమ శ్రేణిలో తీర్ణత సాధించింది. కవలలో రెండవ అమ్మాయి హరిణి ఎంపీసీలో 973 మార్కులు సంపాదించి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించింది. ఇరువురు కళాశాలలో మొదటి ర్యాంకు సాధించి కళాశాల తోపాటు, తల్లిదండ్రులకు, వారి ఊరికి కూడా మంచి పేరు తీసుకువచ్చారని స్నేహితులు, శ్రేయోభిలాషులు బంధుమిత్రులు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

# టౌన్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన షేక్ రైజాకు ముస్లిం ఐక్యవేదిక సన్మానం









**కందుకూరు పెన్ పవర్,ఏప్రిల్ 13:**

పట్టణంలోని సంతోష్ నగర్ కు చెందిన షేక్ జలీల్ కుమార్తె షేక్ రైజా ఇటీవల ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో పట్టణ మొదటి ర్యాంకు సాధించిన సందర్భంగా ముస్లిం ఐక్యవేదిక కందుకూరు శాఖ వారి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రముఖులు, ముస్లిం ఐక్యవేదిక నాయకులు రైజాను, ప్రోత్సహించిన తల్లిదండ్రులను అభినందిస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నతి స్థాయికి ఎదిగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు నియోజకవర్గం అధ్యక్షుడు షేక్ మహబూబ్ బాషా, ఉర్దూ డి.ఐ, షేక్ హబీబుల్లా, ఖాజీ సయ్యద్, సయ్యద్ ఉస్మాన్, మొగల్ బేగ్, షేక్ నయీముల్లా, షేక్.ముజీబ్, జహంగీర్ మలాంగ్, అలంకార్, ఖాజా హుస్సేన్, జిలాని, ఉపాధ్యాయులు ఫయాజ్, రియాజ్, షేక్ మహబూబ్ బాషా, న్యాయవాది ముప్పవరపు కిషోర్, చనమాల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించిన

# అక్షర కళాశాల విద్యార్థులు

### అక్షర కాలేజ్ అంటే ఒక బ్రాండ్ అని మరొకసారి నిరూపించుకున్న అక్షర











**పామూరు, పెన్ పవర్, ఏప్రిల్12**

శనివారం ప్రకటించిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో పట్టణంలోని ప్రముఖ విద్యా సంస్థ అక్షర కాలేజ్ తన ఆధిపత్యాన్ని మరొకసారి నిలబెట్టుకున్నది. కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ లో రాష్ట్ర స్థాయి లో అత్యుత్తమ ఫలితాలు సాధించారు.సీనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో షేక్ అకీబ్ 1000 మార్కులకు గాను 988 మార్కులు, సీనియర్ ఇంటర్ ఎంపీసీ నాగి వెంకట అంజలి కుమారి 1000 మార్కులకు గాను 985 మార్కులు , కుర్రపాటి మానస 1000 మార్కులకు గాను 988 మార్కులు, సుంకే వెంకట దిలీప్ ప్రసాద్ 1000 మార్కులకు గాను 983 మార్కులు , పోలేపల్లి సౌమ్య 1000 మార్కులకు గాను 982 మార్కులు , సాధించి హై స్కూల్ ప్లస్ లలో రాష్ట్రస్థాయి ప్రథమ స్థానంలో నిలిచాడు. అదేవిధంగా బైపీసీ విభాగంలో షేక్. అప్సియా 1000 మార్కులకు గాను 950 అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపల్ కదిరి బాబు రంగారావు ను అధ్యాపక బృందం గ్రామ పెద్దలు అభినందించారు. అక్షర కాలేజ్ ఒక బ్రాండ్ ఇమేజ్ ను సొంతం చేసుకున్నదని, ఇంటర్మీడియట్ విద్య అంటే అక్షర కాలేజ్ గుర్తుకొచ్చేలా చేసిన అక్షర కాలేజ్ ప్రిన్సిపల్, కరెస్పాండెంట్ కదిరి బాబు రంగారావు ను మండల ప్రజలు అభినందిస్తున్నారు. మారుమూల పామూరు పట్టణము నుంచి జిల్లాలు దాటి రాష్ట్రస్థాయికి ఎదిగిన అక్షర కాలేజ్ యాజమాన్యమును, ఉపాధ్యాయులను, విద్యార్థిని విద్యార్థులకు స్థానికులు అభినందనలు తెలిపారు.

# రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం సాధించిన కదిరి వెంకట నరసయ్య లక్ష్మమ్మ ప్లస్ కళాశాల విద్యార్థులు







**చంద్రశేఖరపురం, పెన్ పవర్ ఏప్రిల్ 13**

కదిరి వెంకట నరసయ్య లక్ష్మమ్మ ప్లస్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ లో రాష్ట్ర స్థాయి లో అత్యుత్తమ ఫలితాలు సాధించారు.సీనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో గోగు మహాలక్ష్మి 1000 మార్కులకు గాను 971 మార్కులు సాధించి హై స్కూల్ ప్లస్ లలో రాష్ట్రస్థాయి ప్రథమ స్థానంలో నిలిచింది.అదేవిధంగా బైపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను 962 మార్కులు సాధించిన కానగారి రేవతి సి. ఎస్. పురం మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఎంపీసీ విభాగంలో 911 మార్కులు సాధించి జొన్నలగడ్డ జ్యోతి మండల స్థాయి ద్వితీయ స్థానాన్ని, 822, 805 మార్కులు సాధించిన వాకా సాయి కీర్తన, లక్కీ పోగు అజిత కళాశాలస్థాయిలో వరుసగా మూడు, నాలుగు స్థానాలలో నిలిచారు.బైపిసి విభాగంలో కళాశాల స్థాయిలో 905,765 మార్కులు సాధించిన లక్కీపోగు అఖిల, సూరి పోగు మాధురి వరుసగా రెండు మూడు స్థానాల్లో నిలిచారు. 22 మంది ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో నారు వెంకటేశ్వర్లు 470 మార్కులకు గాను 450 మార్కులు సాధించి మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. 437 మార్కులతో కొండమల్లు శ్రావణి మండల స్థాయి ద్వితీయ స్థానం సాధించారు. 411,401 మార్కులు సాధించిన ఆర్.కాశీ నాగేశ్వరి,పి. ప్రియాంక కళాశాల స్థాయిలో వరుసగా మూడు నాలుగు స్థానాల్లో నిలిచారు. బైపీసీ విభాగంలో 440 మార్కుల గాను 341 మార్కులు,336 మార్కులు సాధించిన డి. జాను కే. మౌనిక కళాశాల స్థాయిలో ప్రథమ,ద్వితీయ స్థానాల్లో నిలిచారు.జూనియర్ ఇంటర్ లో 10 మంది ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ నాగినేని తిరుపతయ్య, డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ ఇరగని చలపతిరావు ఎస్.ఎం.సి చైర్మన్ యం. మస్తానయ్య, అధ్యాపక బృందం గ్రామ పెద్దలు అభినందించారు.

# కందులను కలసిన దేశం నాయకులు




**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 13**

మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డిని శనివారం నాడు మండల తెలుగుదేశం నాయకులు పలువురు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు ఎమ్మెల్యే నారాయణరెడ్డి ఇటీవల అమెరికా లో కొన్ని రోజులపాటు పర్యటించి, శుక్రవారం నాడు మార్కాపురానికి చేరుకున్నారు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మాజీ ఎంపీటీసీ డాక్టర్ సయ్యద్ ఇమాంసా, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి ఎల్లమంద, మండల దేశం పార్టీ మైనార్టీ నాయకులు షబ్బీర్ తదితరులు ఎమ్మెల్యే నారాయణరెడ్డిని కలసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు శాసనసభ్యులు నారాయణరెడ్డి నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని, ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా అభివృద్ధి పథంలో నడవాలని వారు ఆకాంక్షించారు.

## కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలిపిన కాపు నాయకులు



**పామూరు, పెన్ పవర్, ఏప్రిల్ 13**

టిడిపి యువ నాయకులు ప్రముఖ పారిశ్రామికవేత్త ట్రబుల్ షూటర్ యారవ శ్రీనివాసులు సతీమణి శ్రీమతి యారవ రమాదేవి కనిగిరి ఏఎంసి చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా పామూరు పట్టణ టిడిపి నాయకులు యారవ రమా శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన కాపు నాయకులు. యారవను సన్మానించిన వారిలో గుత్తి రాజా, గుత్తి మహేష్, వరికూటి చిరంజీవి, గుత్తి మహి రాయల్, గుత్తి కొండయ్య, గుత్తి సురేష్, పలువురు టిడిపి నాయకులు , పట్టణ ప్రముఖులు ఉన్నారు.

## యారవను మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్య మరాఠా నాయకులు

**పామూరు, పెన్ పవర్, ఏప్రిల్ 13**

కనిగిరి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా యారవ రమ శ్రీనివాస్ నియమితులైన సందర్భంగా యారవ క్యాంప్ ఆఫీసులో ఆర్య మరాఠా నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి షాలువా కప్పి పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పామూరు పట్టణ టీడీపీ నాయకులు జాజం శ్రీనివాసులు, దయిండె రామాంజనేయులు, జగధాభి మాల్యాద్రి, జాజం సుబ్బారావు తదితరులు పూలమాలలు వేసి షాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# రమణీయంగా శాంతి కళ్యాణ మహోత్సవం





















**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 13**

శ్రీ హరిహర క్షేత్రంలో శనివారం రాత్రి హరి హర; శాంతి; కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. మాజీమం త్రి శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా పాండురంగరావు దంపతులు,;శిద్దా సుధాకర్ దంపతులు,శిద్దా సుధీర్ కుమార్ దంపతులు,శిద్దా బాలాజీ దంపతులు, శిద్దా సురేష్ దంపతులు కళ్యాణం; ఉభయ దాతలుగా వ్యవహరించారు. ఆగమ విశారద కృష్ణ శర్మ బృందం; అధ్వర్యంలో వైష్ణవ,శైవ ఆగమం ప్రకారం శిద్దా కుటుంబ సభ్యుల చే శాంతి కల్యాణ క్రతువు శాస్త్రోక్తంగా నిర్వహింప చేశారు. ఈ సందర్భంగా శిద్దా సుధీర్ కుమార్, శృతి దంపతులు; హరి హర శాంతి కల్యాణం పురస్కరించుకుని స్వామి వారికి అమ్మవారికి పట్టు వస్త్రాలు,రజిత యజ్ఞోపవేతం,ప్రత్యేక ముత్యాల తలంబ్రాలు,పూలు, పండ్లు నూతన వస్త్రాలు; సమర్పించారు.;వేద మంత్రాలు,;మంగళ వాయిద్యాలు,గోవింద నామాలు,భక్తుల సందడి; నడుమ శివ కేశవ; కల్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. కళ్యాణం ప్రధాన ఘట్టం మంగళ సూత్ర ధారణ అత్యంత కన్నుల పండువగా నిర్వహించారు. అనంతరం శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా పాండురంగరావు దంపతులు వారి కుటుంబ సభ్యులతో కలసి శివ కేశవులకు ముత్యాల తలంబ్రాలు భక్తిశ్రద్ధలతో సమర్పించారు.

కల్యాణ మహోత్సవం వీక్షించేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు. కల్యాణ మహోత్సవం అనంతరం శిద్దా రాఘవరావు దంపతులు; మాట్లాడుతూ; శ్రీ హరిహర క్షేత్రం 19 వ వార్షోత్సవం సందర్భంగా;నిర్వహించిన శాంతి కళ్యాణంలో పాల్గొనడం సంతోషంగా ఉందని శివ కేశవుల కృపతో సమస్త మానవాళి సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుణ్ణి; ప్రార్ధించినట్లు తెలిపారు.అనంతరం వేద పండితులు;శిద్దా రాఘవరావు దంపతులకు, శిద్దా పాండురంగరావు దంపతులకు,శిద్దా సుధాకర్ దంపతులకు, శిద్దా సుధీర్ దంపతులకు,శిద్దా బాలాజీ దంపతులకు, శిద్దా సురేష్; స్వామి వారి తీర్ధప్రసాదాలు, శేష వస్త్రాలు,వేద ఆశీర్వదాలు;అందచేసారు. శిద్దా వెంకటేశ్వర్లు, వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో; కల్యాణానికి విచ్చేసిన భక్తులందరికి కల్యాణ; తలంబ్రాలు,తీర్ధప్రసాదాలు, అల్పాహారం అందచేశారు.ఈ కార్యక్రమంలో,శిద్దా వెంకటేశ్వర్లు,శిద్దా హనుమంతరావు, శిద్దా సాయి బాబు,శిద్దా వెంకట ప్రసాద్, శిద్దా శ్రీనివాసరావు, శిద్దా కాశీ,మారం వెంకారెడ్డి, బొమ్మిశెట్టి కిరణ్ కుమార్, బొగ్గవరపు సుబ్బారావు, శ్రేయోభిలాషులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### గోపానిపల్లె ఏబీయం హైస్కూల్లో ఆకట్టుకున్న పూర్వ విద్యార్థుల

# ఆత్మీయ కలయిక సమావేశం

**1999 -2000 విద్యా సంవత్సరంలో ఏబీయం పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థుల ఆత్మీయ సమావేశం.**

**పూర్వ విద్యార్థుల కలయికతో కొత్త శోభ సంతరించుకున్న పాఠశాల.**

**తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆనందంగా గడిపిన పూర్వ విద్యార్థులు.**

**ఆ పాఠశాలలో పనిచేసిన గురువులనుసన్మానించిన పూర్వ విద్యార్థులు.**

**ఆ పాఠశాలలో చదువుకున్న నాటి విద్యార్థులే మళ్లీ అదే పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేసే అవకాశం లభించడం పట్ల ఆనందం వ్యక్తం చేసిన విద్యార్థులు.**







**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 13**

గత 25 సంవత్సరాల క్రితం ఆటపాటలతో ఆనందంగా గడిపి విద్యను అభ్యసించిన విద్యార్థులందరూ ఒక చోటకు చేరి తీపి జ్ఞాపకాల నెమరు వేసుకుంటూ పండుగ వాతావరణం లో గడిపిన అరుదైన సంఘటన, సన్నివేశాలు ఆదివారం కొమరోలు మండలం గోపాని పల్లి లోని ఏబీఎం పాఠశాలలో చోటు చేసుకున్నది. కొమరోలు మండలంలో గల ఎయిడెడ్ పాఠశాలల్లో పేరు ప్రఖ్యాతులు గడించిన ఆనాటి పాఠశాలల్లో మొదటి స్థానంలో నిలిచేవి ఆర్ సి ఎం పాఠశాలలు, ఏబీఎం పాఠశాలలు , ఎస్బిఎన్ఆర్ఎం పాఠశాలలని చెప్పవచ్చు. కొమరోలు మండలం గోపానిపల్లెలో కొన్ని దశాబ్దాల క్రితం ఏబీఎం ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేశారు. సదరు పాఠశాల అభివృద్ధి చెంది హై స్కూల్ స్థాయికి చేరింది. ఆ పాఠశాలలో చదివిన అనేకమంది విద్యార్థులు గొప్ప గొప్ప ఉద్యోగాలు పొంది ఉండగా, మరికొందరు వివిధ రంగాలలో స్థిరపడి ఉన్నారు. ఉద్యోగ విరమణ చేసిన వారు కూడా ఉన్నారు. 1999 -2000 విద్యా సంవత్సరంలో ఆ పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసుకున్న నాటి విద్యార్థిని విద్యార్థులందరూ ఈనెల 13వ తేదీ ఆదివారం ఆ పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నారు. దాదాపు 25 సంవత్సరాల తరువాత నాటి విద్యార్థులందరూ ఒకచోటకు చేరి అలనాటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ప్రస్తుత పరిస్థితులు, వారి హోదాల వివరాలను పంచుకుంటూ ఆనందంగా గడిపిన అపురూప సన్నివేశాలు పండుగ వాతావరణాన్ని తలపించాయి. ఆ సందర్భంగా పూర్వ విద్యార్థులు నాటి తమ గురువులను సన్మానించి గురుభక్తిని చాటుకున్నారు .మరొక ఆసక్తికరమైన సన్నివేశం ఏమంటే అదే పాఠశాలలో విద్యార్థులుగా చేరి చదువుకొని పాఠశాలను వదిలి వెళ్ళిన కొందరు పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులుగా అదే పాఠశాలలో పనిచేసే అవకాశం లభించడం. అలాంటి వారిలో కొందరు పదవీ విరమణ కూడా చేశారు .ఆ సందర్భంగా తమకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఆ పాఠశాల యాజమాన్యానికి వారు భావోద్వేగంతో హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. నాడు పాఠశాలను స్థాపించిన స్వర్గీయ గుర్రం ఐజయ్య , గుర్రం విమలమ్మ ,గుర్రం జీవరత్నం, డి మార్తమ్మ ,గుర్రం ప్రభాకర్ బాబు లను జ్ఞాపకం చేసుకుంటూ వారి సేవలను కొనియాడారు. వారితోపాటు ప్రస్తుతం పాఠశాల నిర్వహిస్తున్న యాజమాన్యానికి కూడా వారు ధన్యవాదాలు తెలుపుతూ, పాఠశాలను మరింత ఉన్న స్థాయికి తీసుకెళ్లి పాఠశాలకు పూర్వ వైభవాన్ని కల్పించాలని, అందుకు తమ వంతు సహాయ సహకారం అందిస్తామని ప్రకటించారు . అనంతరం పూర్వ విద్యార్థులు తమ అలనాటి గురువులు ప్రస్తుతం పనిచేస్తున్న ఉపాధ్యాయులు పాఠశాల యాజమాన్యం తో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. పూర్వ విద్యార్థులందరూ ఒక చోట చేరి ఆనంద ఉత్సవాలు పంచుకోవడంతో ఆ పాఠశాలలో పండుగ వాతావరణం కనిపించింది. పూర్వ విద్యార్థులందరూ కలిసి గ్రూప్ ఫోటో కు ఫోజులు ఇవ్వగా, అలనాటి మిత్రులు తీపి జ్ఞాపకాల కోసం వేరువేరుగా జట్లు జట్లుగా ఫోటోలు తీయించుకున్నారు . పాఠశాల యాజమాన్యం పూర్వ విద్యార్థులకు స్వాగతం పలికి కార్యక్రమాలు విజయవంతం అయ్యేందుకు పూర్తి సహకారం అందించి వారికి వీడ్కోలు పలికారు అందుకు పూర్వ విద్యార్థులు ప్రస్తుత యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు.

## సీఎం సహాయనిధి.. పేదల ఆరోగ్యానికి పెన్నిధి

**ఆర్థిక సమస్యలు వేధిస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు ముఖ్యమంత్రి తీవ్రంగా శ్రమిస్తున్నారు : ప్రత్తిపాటి**

**ప్రభుత్వ పథకాలు, పనితీరు గురించి లబ్ధిదారులు తోటివారికి వివరించి, ప్రభుత్వంపై నమ్మకం పెంచాలి : ప్రత్తిపాటి**



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 13:**

చిలకలూరిపేట : గత పాలకుల అవినీతితో రాష్ట్ర ఆర్థికపరిస్థితి క్షీణించినప్పటికీ, గత ప్రభుత్వం నిలిపివేసిన సీఎం.ఆర్.ఎఫ్ సాయాన్ని కూటమిప్రభుత్వం పునరుద్ధరించిందని, ఆర్థిక, అనారోగ్య సమస్యలతో పేదప్రజలు ఇబ్బందులు పడకూడదన్న సదుద్దేశంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు సీఎం.ఆర్.ఎఫ్ పంపిణీలో ఉదారంగా వ్యవహరిస్తున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ, ప్రభుత్వ సాయానికి దరఖాస్తు చేసుకున్న 20 మందికి ఆదివారం ఆయన సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. తన నివాసంలో లబ్ధిదారులకు చెక్కులు అందించిన అనంతరం ప్రత్తిపాటి వారితో మాట్లాడారు. పేదల సంక్షేమం, సంతోషానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందనే వాస్తవాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్న ప్రత్తిపాటి, ప్రభుత్వసాయం పొందినవారు ప్రభుత్వపథకాలు, పనితీరు గురించి తమచుట్టూ ఉండేవారికి వివరించాలన్నారు. ప్రభుత్వం అందించే సీఎం సహాయనిధి సాయం లక్షలాదికుటుంబాల ఆరోగ్యానికి పెన్నిధిగా మారిందన్నారు. ఆర్థిక సమస్యలు వేధిస్తున్నా, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకోవడానికి తీవ్రంగా శ్రమిస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. ప్రజలు కూడా వాస్తవాలు గ్రహించాలని, గతంలో మాదిరి తప్పుడు వ్యక్తులు చేసే విషప్రచారాన్ని నమ్మవద్దని ఆయన సూచించారు. మొత్తం 20 మంది లబ్ధిదారులకు రూ.14.59లక్షల విలువైన చెక్కుల్ని మాజీమంత్రి అందించారు.

**స్వయం ఉపాధి రుణాలు అందచేత...**

ప్రధానమంత్రి గ్రామీణ్ ఆవాస్ యోజన పథకంలో ఇళ్లు నిర్మించుకొని చిరువ్యాపారాలతో ఉపాధి పొందాలనుకునే గ్రామీణ ప్రాంతాల వారికి బ్యాంకులు తక్కువ వడ్డీకి రుణాలిస్తున్నాయని, ఆసక్తి ఉన్నవారు అవకాశాల్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. స్వయం ఉపాధి, చిరువ్యాపారాల నిమిత్తం బ్యాంకుల నుండి మంజూరైన రూ.16లక్షల రుణాల్ని ప్రత్తిపాటి బ్యాంకులు ఎంపిక చేసిన 10 మంది లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్ టీడీపీ కరీముల్లా, నెల్లూరి సదాశివరావు, జవ్వాజి మధన్ మోహన్, బందారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్ల ఆదివారం పండగ

**ఈత మట్టలతో క్రైస్తవుల ర్యాలీలు -చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు**



**పుల్లల చెరువు పెన్ పవర్ ఏప్రిల్ 13**

మండల వ్యాప్తంగా క్రైస్తవులు మట్టల ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణ, గ్రామాల్లోని వీధుల్లో ఈత మట్టలతో ఊరేగింపు నిర్వహించారు. చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.క్రైస్తవుల జయోత్సాహ నినాదాలతో గ్రామాల్లో వీధులు మార్మోగాయి. హోసన్నా జయం.. రాజుల రాజుకే జయం.. క్రీస్తు రాజుకే జయం అంటూ ఈత మట్టలతో ర్యాలీలు నిర్వహించారు. చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పిల్లలు, పెద్దలు వీధుల్లో ఈతమట్టలు చేతపట్టుకుని ర్యాలీలు నిర్వహించారు.పుల్లల చెరువు మండల కేంద్రంలో గ్రామాల్లో ఏసుక్రీస్తు లోక రక్షకుడు అని సండేస్ స్కూల్ టీచర్ బడిపాటి యేసురత్నం అన్నారు. మండలవ్యాప్తంగా మట్టల ఆదివారం వేడుకలు ఘనంగా జరిగాయి. పుల్లల చెరువు మండల కేంద్రము ఇమ్మానుయేలు తెలుగు బాప్టిస్ట్ సంఘం సండే స్కూల్ విద్యార్థులు, యవ్వనస్తులు వీధుల్లో ఈతమట్టలకు పువ్వులు ధరించి తిరిగారు. విద్యార్థులు చక్కని నాటికలతో, యవ్వనస్తులు ప్రత్యేక గీతాలతో అలరించారు.పాస్టర్ ఆర్ ఆనందరావు మట్టలాధివారం యొక్క విశిష్టతను తెలియజేశారు. బాప్టిస్టు చర్చలలో మట్టలాధివారం ఆరాధనలు జరిగాయి.

## గయాజ్ ను పరామర్శించిన వైసీపీ గంగసాని హుస్సేన్ రెడ్డి



**పామూరు, పెన్ పవర్, ఏప్రిల్ 13.**

కనిగిరి నియోజకవర్గం వైసీపీ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ గయాజ్ అనారోగ్యం కారణంగా ముక్కుకు శస్త్ర చికిత్స చేపించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకొని ఆదివారం గయాజ్ ను పరామర్శించిన వైయస్ఆర్ సీపీ పామూరు మండల పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి మరియు మండల నాయకులు. ఈ సందర్భంగా చికిత్సకు గల కారణాలు గయాజ్ ను అడిగి తెలుసుకొని ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించి మళ్ళీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ గారితో కలిసి వస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి, సీనియర్ నాయకులు గట్ల విజయ భాస్కర్ రెడ్డి, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ షేక్ చాంద్ భాషా,అంబటి కొండారెడ్డి, జొన్నలగడ్డ గోవిందయ్య, కో-ఆప్షన్ నాయబ్ రసూల్,నియోజకవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రీరామ శ్రీనివాసులు, సోషల్ మీడియా అధ్యక్షులు మగ్రి రాజు,పట్టణ యూత్ అధ్యక్షులు తుపాకుల ఆంజనేయులు, పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎం 80 నాయబ్ రసూల్, మండల విద్యార్థి విభాగం అధ్యక్షులు కోడూరి లక్ష్మీ నారాయణ రెడ్డి,షేక్ కాలేషా, మితికెల బాలకృష్ణ,షేక్ రసూల్, ఖాజాఎస్తాన్,షేక్ వసీమ్, షేక్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆవుదేవరకు జూలకంటి పూజలు...!



**పెన్ పవర్ కారంపూడి ఏప్రిల్ 13**

కారంపూడి మండల పరిధిలోని మిరియాల గ్రామంలో కొలువుదీరిన శ్రీ ఆవుదేవర అమ్మవారి తిరునాళ్ల మహోత్సవాన్ని పురస్కరించుకుని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సతీసమేతంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజలు అనంతరం ఆలయ వేద పండితులచే ఆశీర్వచనాలు అందుకున్నారు. ముందుగా మిరియాల గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి బ్రహ్మారెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కారంపూడి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు పురస్కారాల అందజేత








**చీరాల,పెన్ పవర్,ఏప్రిల్ 13**

చీరాల రోటరీ క్లబ్ లో కృతి ఫౌండేషన్ తరపున సేవా కార్యక్రమాలు మొదలుపెట్టి ఐదు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా వివిధ రంగాలలో సేవలందిస్తున్న పలువురికి ఆదివారం పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య తనయుడు యువ నాయకులు మద్దులూరి గౌరీ అమర్నాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మరి సేవా కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులకు సేవా రత్న అవార్డులను అందజేశారు కార్యక్రమంలో చినగంజం ఎమ్మార్వో ప్రభాకర్ చీరాల పట్టణ వన్టౌన్ సిఐ సుబ్బారావు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జగన్ కి పద్మనాభరెడ్డి ఆత్మీయ లేఖ



**హైదరాబాద్ పెన్ పవర్:** ఎవరీ పద్మనాభరెడ్డి. జగన్ కి ఆయనకు ఏమిటి అనుబంధం. ఎందుకీ ఆత్మీయ లేఖ అన్న డౌట్ ఠక్కున ఎవరైనా రావచ్చు. పద్మనాభరెడ్డి దశాబ్దాలుగా ఏపీలో రాజకీయం గురించి తెలిసిన వారికి పరిచయం ఉన్న వారే. అలాగే ఆయనకు జగన్ కి అనుబంధం పెనవేసిన పార్టీగా వైసీపీ ఉంది. మరి ఆయన పూర్తి పేరు చెబితే అందరికీ ఎరుక అవుతుంది. ఆయన ముద్రగడ పద్మనాభరెడ్డి. వెనకటి పేరు ముద్రగడ పద్మనాభం. ఈ రోజుకీ అంతా అలాగే పిలుస్తారు. కానీ పవన్ మీద పిఠాపురంలో పందెం కట్టిన ఆయన తన పేరుని పంతం కొద్దీ మార్చుకున్నారు. అలా గెజిట్ నోటిఫికేషన్ లో కూడా ప్రకటించారు. దాంతో ఎవరు ఆయనను పద్మనాభంగా పిలిచినా ఆయన మాత్రం తన లెటర్ ప్యాడ్ మీద కానీ తన సంతకం కానీ పద్మనాభరెడ్డి గానే పేర్కొంటూ ఉంటారు. ఇక ఆయన తాజాగా జగన్ కి తాజాగా లేఖ రాసారు. ఆ లేఖ మొత్తం జగన్ మీద ప్రేమ ఆత్మీయత ఉంది. తనకు వైసీపీ రాజకీయ వ్యవహారాల కమిటీలో స్థానం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు. తనకు ప్రేమతో ఈ పదవి ఇచ్చారాని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.ఇక తన మీద బాధ్యతలు పెట్టినందుకు ఆయన స్వాగతిస్తూనే జగన్ ని అధికారంలోకి తిరిగి తెచ్చేలా తన శక్తివంచన లేకుండా కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు. ఇక జగన్ ఒక్కరే పేదలకు ఆక్సిజన్ లాంటి వారు అని అన్నారు. అంతే కాదు వైసీపీ 2029లో అధికారంలోకి తప్పకుండా వస్తుందని నమ్మకంగా చెబుతున్నారు. వైసీపీ పవర్ లోకి వచ్చాక సీఎం పీఠం మీద ఎవరూ తొంగి చూడకుండా చిరకాలం జగన్ పాలించాలని ఆ విధంగా ఆయన పాలన ఉండాలని పద్మనాభరెడ్డి మనసారా కోరుకున్నారు.ఇదిలా ఉంటే ఏపీలో కూటమి పాలనలో పేదలకు న్యాయం జరగడంలేదనే పరోక్ష విమర్శ కూడా ఆయన లేఖలో ఉందని అంటున్నారు. జగన్ పేదలకు ఆక్సిజన్ అంటే ఇతర పార్టీలు కాదనే అర్థం కదా అని అంటున్నారు. మరో వైపు చూస్తే జగన్ సీఎం సీటు ఎక్కాక మరొకరు ఆ వైపు చూడకూడదని ఆయన కోరుకుంటున్నారు.ఏపీలో చూస్తే వెయిటింగ్ చీఫ్ మినిస్టర్లుగా ఇద్దరు కనిపిస్తారు. ఒకరు నారా లోకేష్. మరొకరు పవన్ కళ్యాణ్. పైగా పవన్ ముద్రగడ సామాజిక వర్గానికి చెందిన వారే. ఇక ఆ సామాజిక వర్గం నుంచి ఇప్పటిదాకా ఎవరూ సీఎం కాలేదు. కానీ ముద్రగడ మాత్రం జగన్ ఎప్పటికీ సీఎం కావాలని కోరుతున్నారు.మొత్తానికి చూస్తే జగన్ పట్ల అదే ప్రేమ ఆత్మీయత చూపిస్తున్న పద్మనాభం అలియాస్ పద్మనాభరెడ్డి గోదావరి జిల్లాలలో జనసేన తాకిడిని తట్టుకుని వైసీపీని 2029 ఎన్నికల నాటికి అక్కడ బలోపేతం చేస్తారా అన్నదే అంతా చర్చిస్తున్నారు. అయితే రాజకీయ గాలి మారిన నాడు ముద్రగడ కూడా తన అసలు పవర్ ఏంటో చూపిస్తారు అంటున్నారు.

## 64-54.... వివాహేతర బంధం.. సిగ్గుపడిన వేళ!



**హైదరాబాద్ పెన్ పవర్:** మన దేశంలో వివాహేత బంధం కూడా చట్టబద్ధం అయిపోయిన విషయం తెలిసిందే. దీనికే చట్టం పరిభాషలో %-%సహజీవనం%-%. అయితే..ఇలాంటి వివాహేత బంధం కూడా సిగ్గు పడే ఘటన ఒకటి ఏపీలో చోటు చేసుకుంది. వయసు, బాధ్యతలు, కుటుంబాలను కూడా విస్మరించి.. సంబంధంలో మునిగి తేలిన జంట.. చివరకు అఘాయిత్యానికి పాల్పడి.. ఆసుపత్రిలో చావు బతుకుల మధ్య అల్లాడుతున్నారు. వీరి కథ తెలిసిన వారు జాలి పడాల్సింది పోయి.. తిట్టిపోస్తున్నారు. మరి అలా ఉంది వీరి కథ!!

**ఎక్కడ? ఎవరు?**

బాపట్లకు చెందిన లక్ష్మీనారాయణకు 64 సంవత్సరాలు. రైల్వేలో పనిచేసి రిటైరయ్యారు. భార్య సహా పెళ్లి చేయాల్సి న ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. కుటుంబ పోషణ కోసం.. ఆయన ఓ చోట రైల్వే టికెట్ల బుకింగ్ కేంద్రాన్ని పెట్టుకున్నారు. ఈ క్రమంలో ఇక్కడకు వచ్చిన మాదవి అనే మహిళతో నారాయణకు పరిచయం ఏర్పడింది. పోనీ.. ఈమె వయసేమన్నా తక్కువా? అంటే.. కాదు.. ఈమెకు కూడా 54 ఏళ్ల వయసు.

అంతేకాదు.. ఈమెకు కూడా భర్త, పెళ్లి అయిన కుమార్తె, పెళ్లీడుకు వచ్చిన కొడుకు ఉన్నారు. అయితేనేం.. బుద్ధి కర్మానుసారిణి.. అన్నట్టుగా.. ఇరువురి మధ్య ప్రేమ చిగురించి.. అది కాస్తా వివాహేతర బంధానికి దారి తీసింది. వారానికి మూడు నుంచి నాలుగుసార్లు ఇరువురూ.. బయటకు వెళ్తున్నారని స్థానికులు తెలిపారు. ఇదిలావుంటే.. తాజాగా లక్ష్మీనారాయణతో ఒక రోజంతా ఉండాలని భావించిన మాధవికి అవకాశం రాలేదు.ఇంతలో లక్ష్మీనారాయణ సతీమణి.. అరుణకు.. కంటి ఆపరేషన్ అవసరమైంది. ఈ నేపథ్యంలో ఆమెను హైదరాబాద్‌కు తీసుకువెళ్లేందుకు ఆయన రెడీ అయ్యారు. ఈ విషయం తెలిసిన ప్రేమికురాలు మాధవి.. నువ్వు ఇక్కడే ఉండు.. మనం మీ ఇంటికి వెళ్దాం.. ఆమెను పిల్లలతో కలిపి హైదరాబాద్‌కు పంపించు.. అని చెప్పింది. కానీ, ఎంతైనా కట్టుకున్న బంధం కదా.. అనుకున్నాడో ఏమో.. లక్ష్మీనారాయణ.. తన భార్యతో తానే వెళ్తానని.. ఆపరేషన్ చేయించి వస్తానని చెప్పాడు.

కానీ, మాధవి వినిపించుకోలేదు. అంతేకాదు.. హుటాహుటిన పెట్రోల్ డబ్బాతీసుకువచ్చి.. నారాయణపై పోసి.. తనపైనా పోసుకుని నిప్పంటించుకుంది. మాధవి 80 శాతం, లక్ష్మీనారాయణ 60 శాతం కాలిపోయారు. వెంటనే స్థానికులు ఇద్దరినీ చికిత్స నిమిత్తం బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు. ఈ విషయం వైరల్ గా మారడంతో అందరూ ముక్కున వేలేసుకుంటున్నారు. పెళ్లీడు కొచ్చిన పిల్లలను వదిలేసి ఇదేం పని! అని శాపనార్థాలు పెడుతున్నారు. ప్రస్తుతం వారి పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు.

# తండ్రి ఓడించారు...కొడుకు అదే జెండా పట్టుకున్నారు



**హైదరాబాద్ పెన్ పవర్:** రాజకీయాలు అంటే ఇవేనేమో అనిపిస్తుంది జరుగుతున్న వాటిని చూస్తే. ఒక రాజకీయం ఇంట్లోకే వచ్చేసినట్లుగా ఉంది. ఇదిలా ఉండగా విశాఖ జిల్లా గాజువాకలో వైసీపీకి చెందిన కీలక నేత కుటుంబం నుంచి కార్పోరేటర్ తిప్పల వంశీరెడ్డి జనసేనలో చేరుతున్నారు. తిప్పల నాగిరెడ్డి వైసీపీలో ఉన్నారు. ఆయన 2019లో గాజువాక నుంచి వైసీపీ తరఫున పోటీ చేసి జనసేన నుంచి పోటీ పడిన ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ని ఓడించారు.

దాంతో జెయింట్ కిల్లర్ గా పేరు గడించారు. ఇక తిప్పల కుటుంబానికి రాజకీయంగా గాజువాకలో ఎంతో పేరు ఉంది. మొదట కాంగ్రెస్ లో ఉన్న తిప్పల కుటుంబం ఆ తరువాత వైసీపీలో చేరింది. ఇక తిప్పలకు ఎమ్మెల్యే కావాలన్నది కోరిక. 2009 నుంచి ఆయన పోటీ చేస్తే 2019లో ఆయన కోరిక తీరింది. ఆయన మూడు సార్లు ఎమెల్యేగా పోటీ చేస్తే ఒకసారి విజయం సాధించారు.

అయితే వైసీపీ ఆయనకు రెండు సార్లు అవకాశం ఇచ్చింది. ఇక గాజువాక వైసీపీ ఇంచార్జి గా తిప్పల దేవన్ రెడ్డిని వైసీపీ నియమించింది. తిప్పల నాగిరెడ్డి రాజకీయ వారసుడిగా ఆయన కుమారుడిని తీసుకుని వచ్చారు. దానికి వైసీపీ అధినాయకత్వం ఆమోదముద్ర వేసింది.అయితే అదే తిప్పల కుటుంబంలో మరో కుమారుడు అయిన తిప్పల వంశీరెడ్డి జనసేనలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. దాంతో వైసీపీలో కలకలం చెలరేగుతోంది. విశాఖలో వైసీపీ మేయర్ ని గద్దె దించడానికి కూటమి గట్టిగా ప్రయత్నం చేస్తోంది.అయితే కూటమికి సరిపడా కార్పోరేటర్లు ఇంకా కావాల్సి ఉంది. దాంతో ఆయా పార్టీలు వైసీపీ మీద గురి పెడుతున్నారు. ఈ క్రమంలో తిప్పల నాగిరెడ్డి కుమారుడితో మాజీ మంత్రి జనసేనకు చెందిన సీనియర్ నేత అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామక్రిష్ణ చర్చలు జరిపారు. అవి ఫలవంతం కావడంతో రేపో మాపో జనసేన అధినేత పవన్ సమక్షంలో తిప్పల వంశీరెడ్డి ఆ పార్టీ తీర్థం పుచ్చుకుంటారు అని అంటున్నారు.ఇదిలా ఉంటే అన్న తండ్రి ఉన్న వైసీపీలో ఉండకుండా వంశీరెడ్డి ఎందుకు ఇలా చేస్తున్నారు అంటే అక్కడే రాజకీయం ఉందనే వారు ఉన్నారు. ఈ రోజుల్లో తండ్రి ఒక పార్టీ కొడుకు మరో పార్టీగా ఉండడం అన్నది సర్వసాధారణమే అని అంటున్నారు.

పైగా ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా అధికారం ఇంట్లో ఉండేలా నాయకులు తమదైన శైలిలో ప్లాన్స్ చేస్తున్నారు అని అంటున్నారు. ఇంకో వైపు చూస్తే వైసీపీ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ అవిశ్వాసాన్ని తీసుకుంది. మేయర్ సీటుని తాము కాపాడుకుంటామని వైసీపీ నేతలు అంతా ముక్తకంఠంతో చెబుతున్నారు.ఈ నేపథ్యంలో పార్టీలో సీనియర్ నాయకులుగా ఉన్న వారి కుటుంబ సభ్యులే పార్టీ గీత దాటి వెళ్తాంటే వైసీపీని కాపాడేది ఎవరు అన్న చర్చ వస్తోంది. వైసీపీని దించేస్తామని కూటమి నేతలు కచ్చితంగా చెబుతుంటే తమ పార్టీ వారిని కాపాడుకోలేని స్థితిలో వైసీపీ ఉందా అన్న చర్చ సాగుతోంది.

ఇక వైసీపీ మేయర్ ని దించేసేందుకు అనువైన వ్యూహాల కోసం టీడీపీ కూటమి పెద్దలు తాజగా విశాఖలో ఒక హొటల్ లో సమావేశం అయి అన్ని విషయాలను చర్చించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అవిశ్వాసాన్ని గెలిచి తీరుతామని కూటమి నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# సామాజిక వర్గాలపై.. కూటమి వ్యూహం.. జగన్‌కు చెక్ ..!



**హైదరాబాద్ పెన్ పవర్:** వచ్చే ఎన్నికలకు సంబంధించి.. కూటమి ప్రభుత్వం ఇప్పటి నుంచే గ్రౌండ్ వర్క్ ప్రారంభించింది. ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాల్లో వైసీపీకి బలమైన పోటీ దారుగా .. జనసేన నిలబడేలా చాలా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఇక, బీసీలను చంద్రబాబు, టీడీపీ దరి చేర్చుకునే ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇక, మైనారిటీలు మాత్రమే.. జగన్ వైపు ఉన్నట్టు కనిపిస్తున్నా.. అది ఎంత వరకు అనేది చెప్పడం కష్టంగానే మారింది. ఇలాంటి సమయంలో వైసీపీ వ్యూహాత్మకంగా అడుగులు వేయాలని నిర్ణయించింది.వాస్తవానికి ఆది నుంచి కూడా.. వైసీపీకి ఎస్సీ, ఎస్టీలు, మైనారిటీలు.. చేరువ అయ్యారు. కాంగ్రెస్ కు అను కూలంగా ఉన్న ఆయా వర్గాలను.. వైసీపీ తనవైపు తిప్పుకొని.. 2014 నుంచి ఇప్పటి వరకు కూడా కాపాడు కుంది. తాజా ఎన్నికల్లోనూ కూటమి హవాతో వైసీపీ తుడిచిపెట్టుకుపోయినా.. ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాల్లో పట్టును నిలబెట్టుకుంది. అయితే.. దీనిపై కూటమి వ్యూహాత్మకంగా అడుగులు వేసింది. దీనిలో భాగంగానే ఎస్సీ, ఎస్టీలను తనవైపు తిప్పుకొనేందుకు జనసేన చాలా ప్రయత్నాలు చేస్తోంది.ఎస్సీల నియోజకవర్గాల్లో కార్యక్రమాలు చేపడుతోంది. ఇక, బీసీల విషయానికి వస్తే.. చంద్రబాబు వీరిని మరింత అక్కున చేర్చుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. దీనిలో భాగంగానే.. బీసీలకు పెద్ద పీట వేస్తున్నా మని.. పదవులు.. పథకాలు కూడా.. వారికి చేరువ చేస్తున్నామని చెబుతున్నారు. బీసీలు ఎక్కువ గా ఉన్న నియోజకవర్గాల్లో సంక్షేమ పథకాలను మరింత ఎక్కువగా ఇస్తామని కూడాచెబుతున్నారు. మొత్తంగా ఎస్సీ, ఎస్టీ ఓటు బ్యాంకుపై జనసేన, బీసీ ఓటు బ్యాంకుపై టీడీపీ పట్టు పెంచుకుంటున్నాయి.

హిందూ ఓటర్లు.. ఎలానూ.. బీజేపీ లేదా.. జనసేన వైపు మొగ్గు చూపడం ఖాయమనిచర్చ సాగుతోంది. ఇలాంటి సమయంలో జగన్ కూడా వ్యూహాత్మకంగా రాజకీయ అడుగులు వేయకపోతే.. భవిష్యత్తు మరింత ఇబ్బంది అవుతుంది. దీనిని గమనించినజగన్.. గతంలో తాను చేసిన పాలనను, ఇచ్చిన పదవులను ఇప్పుడు గుర్తు చేసే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో తాజాగా ఆయన.. పార్టీ నాయకులు.. వైసీపీ పాలనను ప్రజల మధ్యకు తీసుకువెళ్లాలని ఆయన చెప్పారు. మరి ఇది ఏమేరకు సక్సెస్ అవుతుందో చూడాలి.

# కొలిక్కివస్తున్న కియా కేసు.. ఐదేళ్లుగా ఇంటిదొంగల చేతివాటం!




**హైదరాబాద్ పెన్ పవర్:** కియా పరిశ్రమలోని కారు ఇంజిన్ల మాయం కేసు ఓ కొలిక్కి వస్తోంది. ఈ కేసును రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో డీజీపీ కార్యాలయమే రంగంలోకి దిగింది. డీజీపీ ప్రత్యేక పర్యవేక్షణలో సుమారు 20 మందితో ప్రత్యేక పోలీసు బృందం కేసును దర్యాప్తు చేస్తోంది. ఈ వ్యవహారంలో కీలక నిందితుడిగా కియా పరిశ్రమలో పనిచేస్తున్న తమిళనాడు వాసిని గుర్తించినట్లు ప్రచారం జరుగుతోంది. పరిశ్రమలో మొత్తం 940 కారు ఇంజిన్లు మాయం అవ్వగా, అన్నీ ఒక్కసారే చోరీ అవ్వలేదని నిందితులు, దపదపాలుగా ఇంజిన్లు తరలించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. సుమారు ఐదేళ్లుగా ఈ వ్యవహారం నడుపుతున్నారని, ఒక్కో కారు ఇంజిన్ విలువ రూ.2.50 లక్షలు ఉంటుందని చెబుతున్నారు. మొత్తం రూ.23.50 కోట్లను ఇంటి దొంగలు దోచేశారని కియా యాజమాన్యం చెబుతోంది.

సత్యసాయి జిల్లా పెనుగొండ మండలంలో ఉన్న కియా పరిశ్రమలో కారు ఇంజిన్ల దొంగతనం కేసులో ఏ1గా కియా ఉద్యోగి ని పోలీసులు గుర్తించినట్లు ప్రచారం జరుగుతోంది. గత ఏడాది డిసెంబరు 12న ఒక ఉద్యోగి విధులు నిర్వహించే చోటు వద్ద కాకుండా, వేరే చోట సంచరించినట్లు కియా పరిశ్రమ ప్రతినిధులు గుర్తించారు. అతడి కదలికపై సీసీ కెమెరాల ద్వారా పరిశీలించగా, 940 కారు ఇంజిన్ల మాయం వెనుక అతడే కీలక సూత్రధారి అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అంటున్నారు. ఇంజన్ షాప్ మొబిస్ గేట్ వద్ద అనధికారిక వాహనాలు సంచరించే సమయంలో అతడు ఉన్నట్లు సీసీ కెమెరాల్లో రికార్డు అయిందని పోలీసులు నిర్ధారించుకున్నారు. దీంతో తమిళనాడులో ఉన్న అతడిని అదుపులోకి తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. అతడు ఇచ్చిన సమాచారం మేరకు ఇతరుల అదుపులోకి తీసుకునేందుకు వేట కొనసాగిస్తున్నారని చెబుతున్నారు.

ఈ ఏడాది జనవరిలో చేపట్టిన వార్షిక తనిఖీల్లో పరిశ్రమలో 940 ఇంజిన్ల లెక్క సరిపోలడం లేదని పరిశ్రమ ప్రతినిధులు గుర్తించారు. ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకున్న కియా యాజమాన్యం అంతర్గత విచారణ చేపట్టింది. అయితే అసలు దొంగలు ఎవరో అనేది తేలకపోవడంతో గత నెల 19న కియ ఇండస్ట్రియల్ పోలీసుస్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ విషయం ప్రభుత్వానికి చేరడంతో సిట్ ఏర్పాటుకు ఆదేశించింది. డీజీపీ పర్యవేక్షణలో కేసును వేగంగా కొలిక్కి తేవాలని ఆదేశించడంతో పోలీసులు ఈ కేసును సవాల్ గా తీసుకున్నారని చెబుతున్నారు. దీంతో ప్రధాన అనుమానితుడును అదుపులోకి తీసుకున్న పోలీసులు మొత్తం కుట్రను ఛేదించే పనిలో నిమగ్నమయ్యారు.కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసులు పలు కీలక అంశాలను గుర్తించినట్లు చెబుతున్నారు. ప్రధానంగా చోరీ వెనుక ఓ రాష్ట్రం వారి పాత్రే ఎక్కువగా ఉందని అనుమానిస్తున్నారు. ప్రధాన నిందితుడు సలీం తమిళనాడు వాసిగా గుర్తించిన పోలీసులు.. మిగిలిన నిందితుల్లో ఎక్కువ మంది ఆ రాష్ట్రం వారే ఉన్నారని అంటున్నారు. కియా పరిశ్రమలో తమిళనాడు వారే ఎక్కువగా పనిచేస్తున్నారు. దీంతో నిందితులు అంతా ఒకరికి ఒకరు సహకరించుకుని దోపిడీకి పాల్పడినట్లు భావిస్తున్నారు. కియాలో మొత్తం 54 ప్లాంట్లు ఉన్నాయి. ప్రధాన పరిశ్రమకు అనుబంధంగా మరికొన్ని అనుబంధ యూనిట్లు పనిచేస్తున్నాయి. ఇక్కడ గంటకు 58 కార్లను తయారు చేస్తారు. రూ.వేల కోట్ల లావాదేవీలు, వేలాది మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. దీంతో తొలుత నిందితులను గుర్తించడంలో జాప్యం జరిగిందని అంటున్నారు. వేలాది మంది పనిచేస్తున్న పరిశ్రమలో దొంగలను గుర్తించడం తమతో కాకపోవడంతో పోలీసులను ఆశ్రయించింది కియా యాజమాన్యం. దీంతో గత నెల 19న పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆ తర్వాత కేసు దర్యాప్తులో వేగం పెరిగి నిందితుల గుట్టు రట్టైందని అంటున్నారు.

# సన్‌రైజర్స్.. బౌలింగ్‌పైనా గురిపెడితేనే



**హైదరాబాద్ పెన్ పవర్:** స్వయంగా కెప్టెనే స్టార్ పేసర్. అతడికి తోడుగా ఓ సీనియర్ ఫాస్ట్ బౌలర్. వీరితోపాటు ఒకప్పటి 'పర్పుల్' క్యాప్ హీరోనూ పేసర్‌గా తెచ్చుకుంది. ఇంతమంది స్టార్లున్నా సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలింగ్ మాత్రం తీసికట్టుగానే తయారవుతోంది. ఒకప్పుడు ఎస్‌ఆర్‌హెచ్ బౌలింగ్ అంటే అందరికీ హడల్. ఇప్పుడు మాత్రం వీరి బౌలింగ్‌లో ప్రత్యర్థి బ్యాటర్లు వీరబాదుడు బాదుతుండటం ఫ్యాన్స్‌ను నిరాశకు గురి చేస్తోంది. తాజాగా పంజాబ్ కింగ్స్ హైదరాబాద్‌పై 240ం పరుగులు చేయడం గమనార్హం. బ్యాటర్లు రాణించి భారీ టార్గెట్‌ను ఛేదించారు కాబట్టి సరిపోయింది. లేకపోతే మరో ఓటమిని మూటగట్టుకునేదే.

**ఆ పరిణితి ఎక్కడ?**

టీ20ల్లో బ్యాటర్లదే హవా అని తెలిసిందే. కానీ, తెలివిగా బంతులేస్తే వారిని కట్టడి చేయొచ్చని బౌలర్లు నిరూపించారు. పవర్‌ప్లేలో బ్యాటర్లు విరుచుకుపడుతూ ఉంటారు. అక్కడా వికెట్లు తీసి సత్తా చాటిన 'స్టార్' పేసర్లూ ఉన్నారు. ఆ జాబితాలో భువనేశ్వర్ కుమార్ ఒకడు. అతడిని వదిలేసిన ఎస్‌ఆర్‌హెచ్ షమీని తీసుకుంది. షమీ కూడా సీనియరే. భారత్ తరఫున ఎన్నో మ్యాచుల్లో గెలిపించాడు. ఐపీఎల్‌లోనూ పలు సీజన్లలో తన సత్తా ఏంటో చూపించాడు. గుజరాత్ తరఫున గత ఎడిషన్లలో అదరగొట్టాడు. అలాంటి బౌలర్ నుంచి హైదరాబాద్ అభిమానులు చాలా ఆశించారు. తీరా ఇక్కడికి వచ్చాక నాణ్యమైన ప్రదర్శన చేయలేక ఇబ్బందిపడుతున్నాడు. గత ఐదు మ్యాచుల్లో కనీసం 11 ఎకానమీతో పరుగులు ఇచ్చాడు. తాజాగా పంజాబ్‌తో మ్యాచ్‌లో ఏకంగా 75 పరుగులు సమర్పించుకున్నాడు. ఆరు మ్యాచుల్లో కేవలం ఐదు వికెట్లే పడగొట్టాడు. పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంటే.. వైవిధ్యంగా బంతులేస్తేనే ఫలితం సానుకూలంగా వస్తుందనేది కాదనలేని సత్యం. ఈ విషయంలో షమీ కాస్త సమయస్ఫూర్తి ప్రదర్శించాలి. స్లో బంతులు, ఆఫ్ కట్టర్లు, బౌన్సర్లను సరైన సమయంలో సంధిస్తేనే ప్రత్యర్థి బ్యాటర్లను కట్టడి చేయగలమని క్రికెట్ విశ్లేషకుల సూచన.

**నిలకడ లేకుండా..**

కెప్టెన్ పాట్ కమిన్స్ సూపర్ బౌలర్. ఆసీస్ జట్టును బౌలింగ్ ప్రతిభతో గెలిపించాడు. గత ఐపీఎల్ సీజన్‌లోనూ హైదరాబాద్‌ను ఫైనల్‌కు తీసుకెళ్లాడు. మరి అలాంటి కమిన్స్ నుంచి ఈసారి పేలవ బౌలింగ్ రావడం అభిమానులను షాక్‌కు గురి చేస్తోంది. అయితే, దీనికి కారణం కూడా లేకపోలేదు. షమీ తేలిపోవడంతో ఆ భారం కమిన్స్‌పై పడుతోందనేది కొందరి వాదన. గతంలో పవర్ ప్లే స్పెషలిస్ట్ భువనేశ్వర్ ముందుండి నడిపించేవాడు. తొలి ఆరు ఓవర్లలో ప్రత్యర్థికి చెందిన బ్యాటర్లను ఒత్తిడికి గురి చేసి వికెట్ తీసేవాడు. ఆ తర్వాత నట్టూ (నటరాజన్) కూడా కట్టుదిట్టంగా బంతులేసేవాడు. ఎలాంటి ఒత్తిడి లేకుండా కమిన్స్ విజృంభించేవాడు. ఈసారి కొన్ని మ్యాచుల్లో ఫర్వాలేదనిపించినా సరిపోలేదు. ఆరు మ్యాచుల్లో 4 వికెట్లే పడగొట్టాడు. ఆడమ్ జంపాను రెండు మ్యాచుల్లో ఆడించినా పెద్దగా ప్రయోజనం దక్కలేదు. 8 ఓవర్లలో 94 పరుగులు సమర్పించాడు. హైదరాబాద్ తరఫున హర్షల్ పటేల్ టాప్ వికెట్ టేకర్. ఇప్పటి వరకు 8 వికెట్లు తీశాడు. కానీ, భారీగా పరుగులు ఇస్తుండటం కలవరానికి గురి చేసే అంశం. మొత్తం 17 ఓవర్లలో 164 పరుగులు అంటే దాదాపు 9కిపైగా సగటుతో బౌలింగ్ చేస్తున్నాడు. యువ స్పిన్నర్ జీషాన్ అన్సారీ తనకొచ్చిన ఛాన్స్‌ను సద్వినియోగం చేసుకుంటున్నాడు. సిమర్‌జిత్ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోలేక ఇబ్బంది పడ్డాడు.

**బ్యాటింగ్‌పైనే భారం వద్దు..**

ఈ సీజన్‌లో తొలి మ్యాచ్ నుంచి సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటర్లపైనే ఎక్కువ ఒత్తిడి ఉంది. ఓడిపోయిన వాటిల్లో బ్యాటింగ్ విభాగం సరిగా ఆడలేదని విమర్శలు చేసినా.. కీలకంగా వ్యవహరించాల్సిన బౌలింగ్ ఏ దశలోనూ మెప్పించలేదు. పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా లేనప్పుడు బౌలర్లే బాధ్యతాయుతంగా ప్రత్యర్థిని కట్టడి చేయాలి. అలా జరగడంలో విఫలమైనందునే సన్‌రైజర్స్‌కు వరుసగా నాలుగు పరాజయాలు ఎదురైనట్లు గణాంకాలు చూస్తే తెలిసిపోతుంది. ఎస్‌ఆర్‌హెచ్ ఇంకా 8 మ్యాచులు ఆడాల్సి ఉంది. ప్రస్తుతం ఖాతాలో నాలుగు పాయింట్లు ఉన్నాయి. ప్లేఆఫ్స్ చేరుకోవాలంటే కనీసం ఆరు మ్యాచుల్లో గెలవాలి. అలా జరగాలంటే కేవలం బ్యాటింగ్‌తోనే కాకుండా.. మెరుగైన బౌలింగ్ ఉంటేనే తేలికగా మారుతుంది.

# కోహ్లీ సింపుల్ క్యాచ్ మిస్.. కీలక ఇన్నింగ్స్‌తో అదరగొట్టిన జురెల్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆదివారం (ఏప్రిల్ 13) రాజస్థాన్ రాయల్స్ తో జరుగుతున్న మ్యాచ్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ ఈజీ క్యాచ్ మిస్ చేశాడు. ఇన్నింగ్స్ 17 ఓవర్ చివరి బంతికి ఈ సంఘటన చోటు చేసుకుంది. సుయాష్ శర్మ వేసిన 17 ఓవర్ చివరి బంతిని ధృవ్ జురెల్ లాంగ్-ఆఫ్ లో భారీ షాట్ కొట్టాడు. టైమింగ్ సరిగా కుదరకపోవడంతో.. ఈ క్యాచ్ నేరుగా కోహ్లీ చేతుల్లోకి వెళ్ళింది. అయితే ఈ ఈజీ క్యాచ్ ను కోహ్లీ జారవిడిచారు. చేతుల్లోకి వచ్చిన ఈ క్యాచ్ మిస్ చేయడం ఆర్సీబీకి కొంత మైనస్ అనే చెప్పాలి. కోహ్లీ క్యాచ్ మిస్ చేసినప్పుడు జురెల్ 11 పరుగుల వద్ద బ్యాటింగ్ చేస్తున్నాడు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న రాజస్థాన్ వికెట్ కీపర్ ఆ తర్వాత కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఓవరాల్ గా 23 బంతుల్లోనే 2 ఫోర్లు, 2 సిక్సర్లతో 35 పరుగులు చేశాడు. కోహ్లీ గనుక క్యాచ్ పట్టి ఉంటే రాజస్థాన్ కనీసం 10 పరుగులైనా తక్కువ చేయగలిగేది. క్యాచ్ లు జారవిడవడం సహజం. కానీ కోహ్లీ మిస్ చేసిన ఈ క్యాచ్ బెంగళూరు విజయావకాశాలపై ఎంత వరకు ప్రభావం చూపుతుందో చూడాలి. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ కు దిగిన రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 173 పరుగుల డీసెంట్ టోటల్ చేయగలిగింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్ (47 బంతుల్లో 75:10 ఫోర్లు, 2 సిక్సర్లు) బాధ్యతగా ఆడి హాఫ్ సెంచరీ చేసి టాప్ స్కోరర్ గా నిలిచాడు. బెంగళూరు బౌలర్లలో భువనేశ్వర్ కుమార్, యష్ దయాల్, హేజల్ వుడ్, కృనాల్ పాండ్య తలో వికెట్ తీసుకున్నారు.

# అదరగొట్టిన ఆర్సీబీ ఓపెనర్లు.. రాజస్థాన్‌పై విజయం..



జయపుర: ఐపీఎల్ 2025లో భాగంగా రాజస్థాన్ రాయల్స్‌పై బెంగళూరు 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఓపెనర్లు సాల్ట్ 65 (33 బంతుల్లో 5 ఫోర్లు, 6 సిక్సలు), కోహ్లీ 62లి (45 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సలు) అదరగొట్టడంతో 174 పరుగుల లక్ష్యాన్ని బెంగళూరు 17.3 ఓవర్లలోనే ఛేదించింది. లక్ష్య ఛేదనలో భాగంగా బరిలోకి దిగిన బెంగళూరు మొదటి ఓవర్ నుంచే రాజస్థాన్‌పై ఎదురు దాడికి దిగింది. ఒకవైపు సాల్ట్, మరోవైపు కోహ్లీ ఫోర్లు, సిక్సలు కొడుతూ పరుగుల వరద పారించారు. వీళ్లిద్దరి దూకుడు చూస్తే, మొత్తం టార్గెట్‌ను వీళ్లే పూర్తి చేసేలా కనిపించారు. ఈ క్రమంలో కార్తికేయ వేసిన బంతిని ఎదుర్కొన్న ఫిలిఫ్ సాల్ట్.. యశస్వికి క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన దేవదత్ పడిక్కల్ 40లి (28 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్) కలిసి కోహ్లీ మ్యాచ్ ముగించాడు. రాజస్థాన్ బౌలర్లలో కార్తికేయకు ఒక వికెట్ దక్కింది. ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా ఫిలిప్ సాల్ట్ ఎంపికయ్యాడు.

అంతకు ముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 173 పరుగులు చేసింది. జైస్వాల్ 75 (47 బంతుల్లో, 10 ఫోర్లు, 2 సిక్సులు) అర్ధశతకంతో రాణించాడు. చివర్లో ధ్రువ్ జురెల్ (35లి) అదరగొట్టాడు. కెప్టెన్ సంజు(15) నిరాశపర్చాడు. రియాన్ పరాగ్ 30 పరుగులతో ఫర్వాలేదనిపించాడు. హిట్‌మెయర్ 9, నితీశ్ రాణా 4లి పరుగులు చేశారు. బెంగళూరు బౌలర్లలో యశ్, హెజిల్‌వుడ్, కృనాల్, భువీ ఒక్కో వికెట్ తీశారు.

# నయన్ దూకుడు తగ్గడానికి రీజన్ అతనేనా..?






కోలీవుడ్ లేడీ సూపర్ స్టార్ నయనతార ఈమధ్య కాస్త దూకుడు తగ్గించిందని చెప్పొచ్చు. బాలీవుడ్ లో జవాన్ సినిమా చేసి సూపర్ హిట్ అందుకున్న నయనతార కోలీవుడ్ లో వరుస సినిమాలు చేస్తుంది. ఐతే ఎందుకో అమ్మడు ఇదివరకు అంత దూకుడు చూపించలేక పోతుంది. అంతేకాదు స్టార్ సినిమా ఆఫర్లు కూడా చాలా తగ్గిపోయాయి. ఇదివరకు అక్కడ టాప్ స్టార్స్ ఒకరు కాకపోతే మరొకరు నయనతారతో సినిమాలు చేస్తుంటారు.

ఆమె డేట్స్ అడ్జెస్ట్ కాకపోయినా సరే టైం ఇచ్చి మరీ ఆమెను తీసుకునే వారు. కానీ ఇప్పుడు పరిస్థితి చూస్తే అలా లేదు. నయనతారకు అవకాశాలు రాకపోవడం వెనక రీజన్ ఆమె ధనుష్ తో పడిన గొడవే అన్న టాక్ ఉంది. నయనతార పెళ్లి డాక్యుమెంటరీ పై ధనుష్ కేసు వేయడంపై తిరిగి నయన్ కూడా అదే రేంజ్ లో ఎటాకింగ్ కి దిగింది. ఐతే ఇక్కడ తప్పు ఎవరిది అన్నది పక్కన పెడితే నయన్ ధనుష్ మధ్య ఉన్న దూరం ఆడియన్స్ కు తెలిసింది. ఈ క్రమంలో ధనుష్ వల్ల నయనతారకు అవకాశాలు రాకుండా అవుతున్నాయి. కారణం అతనా కాదా అన్నది పక్కన పెడితే ధనుష్ తో నయన్ గొడవ ఆమె కెరీర్ మీద ఎఫెక్ట్ పడేలా చేసిందని చెప్పొచ్చు. ధనుష్ తో నయనతార కూడా కలిసి నటించింది. వాళ్లిద్దరు కలిసి నటించినప్పుడు ఎలాంటి గొడవలు లేవు. ఎప్పుడైతే ధనుష్ నిర్మాణంలో చేసిన నాన్ రౌడీ ధాన్ సినిమా క్లిప్ ని తన డాక్యుమెంటరీలో వాడిందో అప్పటి నుంచి ఆమెకు ధనుష్ తో దూరం పెరిగింది. ఇద్దరు ఎదురుపడ్డా పలకరించుకోలేనంతగా పరిస్థితులు వచ్చాయి. ఇలా స్టార్ హీరో స్టార్ హీరోయిన్ ఫైట్ పరిశ్రమకు మంచిది కాదని తెలిసినా కూడా వాళ్లు దాన్ని కొనసాగిస్తున్నారు. ఇక ఇదే దారిలో నయనతారకు రావాల్సిన అవకాశాలు కూడా కొన్ని మిస్ అవుతున్నట్టు తెలుస్తున్నాయి. మరి నయనతార ధనుష్ మధ్య ఈ డిస్టన్స్ ని ఎవరు దగ్గర చేస్తారన్నది చూడాలి. ఎవరికి వారు తమ సినిమాలు చేస్తూ ఉన్నా కూడా నయనతార కెరీర్ లో స్పీడ్ తగ్గిందన్నది మాత్రం ప్రత్యక్షంగా కనిపిస్తుంది.




On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com